



# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక






హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 205, ఎడిటర్,భీముడు నాయక్ పేజీలు : 12, వెల రూ. 1, ఆదివారం - 311 - సెప్టెంబర్ - 2024

PUBLISHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD





## హర్యానా అసెంబ్లీ ఎన్నికల తేదీని సవరించిన ఎన్నికల సంఘం

అసోజ్ అమావాస్య పండుగ నేపథ్యంలో తేదీని సవరించిన ఈసీ

తొలుత అక్టోబర్ 1న పోలింగ్ నిర్వహించేలా షెడ్యూల్ విడుదల

బిష్ణోయ్ కమ్యూనిటీ నుంచి వచ్చిన విజ్ఞప్తులతో అక్టోబర్ 5కు మార్పు

20లో

## ఒక్క పాయింట్‌తో ఓటమి.. పారా ఆర్చర్ శీతల్ కల చెదిరె

పారాలింపిక్స్ క్వాలిఫికేషన్ రౌండ్‌లో సూపర్ గురితో రెండో స్థానంలో నిలిచిన ఆమె..

వ్యక్తిగత విభాగం 8వ రౌండ్‌లో ఓటమి



## 25 వేల టీచర్ పోస్టులను

# తక్షణమే భర్తీ చేయాలి..

- విద్యార్థులు లేరంటూ 1,864 స్కూళ్లను మూసేసే కుట్ర..
- నాణ్యమైన విద్య అందించడం ప్రభుత్వ బాధ్యత
- మౌలిక వసతుల కల్పనకు రూ. 7,289 కోట్లు కేటాయించాం..
- పేద విద్యార్థులు చదువుకోవడం రేవంత్‌కు ఇష్టం లేనట్టుంది..
- విద్యా శాఖకు మంత్రిని కేటాయించాలి..



20లో

హైదరాబాద్ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాల విద్యను తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ పేద, మధ్య తరగతి విద్యార్థులను చదువుకు దూరం చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు లేరన్న కారణంతో ఈ ఏడాది దాదాపు గా 1,864 స్కూళ్లను మూసేసే ప్రయత్నం చేస్తున్నారని వార్తలు వస్తున్నాయి. ఇదే నిజమైతే ఇంతకన్నా ఆందోళన చెందాల్సిన అంశం మరొకటి లేదని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాల్సిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టకుండా స్కూళ్లను మూసి వేయాలని భావిస్తుండటం సిగ్గుచేటన్నారు. 2024లో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల సంఖ్య అంతకుముందు ఏడాదితో పోల్చుకుంటే దాదాపు 2.4 లక్షలు తగ్గింది. ఇది రాష్ట్ర విద్యారంగానికి ప్రమాద సంకేతమని ఆందోళన వ్యక్తం చేశారు. 8 నెలల కాలంలోనే ప్రభుత్వ విద్యను కాంగ్రెస్ సర్కార్ అస్తవ్యస్థం చేసిందని మండిపడ్డారు.

## తెలంగాణలో రెండురోజులు దండిగా వానలు..



20లో

- ఏడు జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ
- బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం
- రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు
- పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాపాతం రికార్డయ్యింది
- కామారెడ్డి జిల్లా బోమన్‌దేవిపల్లిలో 13.7 సెంటీమీటర్లు, ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం 12.7 సెంటీమీటర్ల వర్షం

## హుస్సేన్ సాగర్ చుట్టూ స్కైవాక్ వే నిర్మాణం: రేవంత్ రెడ్డి



20లో

బౌద్ధ పర్యాటక స్థలాలను అభివృద్ధి చేయాలని నిర్ణయం

నాగార్జున సాగర్ బుద్ధవనంలో అంతర్జాతీయ మ్యూజియం ఏర్పాటు చేయాలని నిర్ణయం

సాగర్ స్కై వాక్ వే ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం

## మహిళలపై అఘాయిత్యాల కేసుల్లో

# సత్వర న్యాయం జరగాలి



ఢిల్లీ : దేశంలోనిమహిళలపై అఘాయిత్యాల కేసుల్లో ఎంత వేగంగా న్యాయం జరుగుతుందో.. అప్పుడే వారి భద్రతపై ఎక్కువ భరోసా ఏర్పడుతుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ సమక్షంలో జరిగిన జిల్లా న్యాయవ్యవస్థ జాతీయ సదస్సు ప్రారంభ సెషన్లో ప్రధాని పాల్గొని మాట్లాడారు. న్యాయవర్యవస్థలపై ప్రజలు ఎన్నడూ అపనమ్మకం చూపలేదన్నారు. ఇక ఇదే సదస్సులో దేశంలో మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాల గురించి ప్రస్తావించారు. 'దేశంలో మహిళలకు భద్రత కల్పించేందుకు ఇప్పటికే అనేక కఠినమైన చట్టాలు ఉన్నాయి. ఇలాంటి కేసుల్లో వేగంగా విచారణ పూర్తి చేసి శిక్షలు విధించాలి. 2019లో ఫాస్ట్రాక్ కోర్టు చట్టాన్ని తీసుకొచ్చాం. ఈ చట్టం కింద సాక్షులను రక్షించే కేంద్రాలను ఏర్పాటు చేశాం. జిల్లా పర్యవేక్షక బందాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. వీటిని మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది. అప్పుడే మహిళలపై నేరాల విషయంలో వేగంగా తీర్పులు వెలువడతాయి' అని ప్రధాని మోడీ అన్నారు.

## తెలంగాణలో పలువురు ఐఏఎస్‌ల బదిలీ, అదనపు బాధ్యతలు




హైదరాబాద్: తెలంగాణలో పలువురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేయడంతో పాటు అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు శనివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. గనులశాఖ డైరెక్టర్‌గా కే సురేంద్ర మోహన్‌కు అదనపు బాధ్యతలు అప్పజెప్పింది. భూసేకరణ, పునరావాస కమిషనర్‌గా టీ వినయ్ కృష్ణారెడ్డికి అదనపు బాధ్యతలు ఇచ్చింది. మైనారిటీ గురుకుల సొసైటీ కార్యదర్శిగా కొనసాగుతున్న ఆయేషా మస్రత్ ఖానంను బదిలీ చేసింది. ఆమెను సాధారణ పరిపాలనశాఖలో రిపోర్టు చేయాలని ఆదేశించింది. మైనారిటీ గురుకులాల సొసైటీ కార్యదర్శిగా తఫ్సీర్ ఇక్బాల్, మైనారిటీ సంక్షేమశాఖ డైరెక్టర్‌గా షేక్ యాస్మిన్ బాషాకు అదనపు బాధ్యతలు ఇచ్చింది. మైనారిటీ ఆర్థిక సంస్థ ఎండీగా నిర్మలా కాంతి వెస్లీకి అదనపు బాధ్యతలు ఇవ్వగా.. వక్ఫ్ బోర్డ్ సీఈవోగా మహ్మద్ అసదుల్లా నియామకమయ్యారు. రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ ఎండీగా జీ మల్సూర్‌కు అదనపు బాధ్యతలు ఇవ్వగా.. ఖమ్మం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా పీ శ్రీజను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## జూరాల జలాశయానికి కొనసాగుతున్న వరద..

# 45 గేట్లు ఎత్తివేత



జోగులాంబ గద్వాల : రాష్ట్రంలో మళ్లీ వర్షాలు దంచికొడుతున్నాయి. దీంతో ప్రాజెక్టులు నిండుకుండను తలపిస్తున్నాయి. జూరాల జలాశయానికి కూడా వరద కొనసాగుతోంది. ప్రాజెక్టు 45 గేట్ల ద్వారా 3.26 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 2.20 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు నారాయణ పేట జిల్లా మక్తల్ మండలంలోని చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు వరద పోటెత్తింది. ప్రస్తుతం ప్రాజెక్టుకు 2400 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండడంతో 2 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో తిమ్మాజిపేటలో 9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదుకాగా, నాగర్‌కర్నూల్‌లో 8 సెం.మీ., అచ్చంపేటలో 7 సెం.మీ. చొప్పున వర్షపాతం నమోదయింది.

## జగన్ బాటలోనే చంద్రబాబు వైఎస్ షర్మిల విమర్శలు




20లో

- వైద్య, విద్యా సంస్థలకు వైఎస్ఆర్ పేరును తొలగించడంపై షర్మిల ఫైర్
- ఆనాడు మాజీ సీఎం జగన్ ఇదే పనిచేసి పెద్ద తప్పు చేశాడంటూ ట్వీట్
- ఇది పక్కా ప్రతీకార చర్య అంటూ ఆగ్రహం
- ఎన్టీఆర్, వైఎస్ఆర్ ఇద్దరు కూడా ఉమ్మడి ఏపీ అభివృద్ధికి పాటుపడ్డారని వెల్లడి
- వారికి నీచ రాజకీయాలను ఆపాదించడం సమంజసం కాదు

## భారీ వర్షాలు కురుస్తున్నాయి...

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఏపీలో భారీ వర్షాలు
- సహాయక చర్యల్లో కూటమి పార్టీల శ్రేణులు పాలుపంచుకోవాలన్న పవన్
- అధికారులకు సహాయంగా ఉండాలని పిలుపు
- కొండచరియలు విరిగిపడి నలుగురు మృతి చెందడంపై విచారం



అమరావతి: రాష్ట్రంలో భారీ వర్షాలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ ఎప్పటికప్పుడు వాతావరణ హెచ్చరికలు అందించే ఏర్పాట్లు చేసిందని వెల్లడించారు. అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నారని... వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపడుతున్న సహాయక చర్యల్లో జనసేన, టీడీపీ, బీజేపీ శ్రేణులు అధికారులకు సాయంగా ఉండాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. ప్రజలకు ఆహారం, రక్షిత తాగునీరు, వైద్య సహాయం అందించడంలో తోడ్పాటునివ్వాలని సూచించారు. ఇక, విజయవాడలో కొండచరియలు విరిగిపడిన ఘటనపైనా పవన్ కల్యాణ్ స్పందించారు. కొండచరియలు విరిగిపడి నలుగురు మృతి చెందారని తెలిసి విచారానికి లోనయ్యానని పేర్కొన్నారు. ఈ ఘటన దురదృష్టకరమని, మృతి చెందినవారి కుటుంబాలను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్టం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుకుంటున్నానని పవన్ వెల్లడించారు. గాయపడిన వారికి ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలందిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఎనిమిది మంది చనిపోయారని అధికారులు తెలియజేశారని పవన్ కల్యాణ్ వెల్లడించారు.

## జిల్లాకు రూ.3 కోట్లు ప్రకటించిన సీఎం



20లో

- ఏపీలో నేడు కుమ్మేసిన వానలు...
- బంగాళాఖాతంలో వాయుగుండం
- గత రాత్రి నుంచి ఏపీలో విస్తారంగా వర్షాలు
- ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో అత్యధికంగా 21.95 సెంమీ వర్షపాతం నమోదు
- ఉన్నతాధికారులతో మరోసారి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

## హర్యానా అసెంబ్లీ ఎన్నికల తేదీని సవరించిన ఎన్నికల సంఘం

ఢిల్లీ: అసోజ్ అమావాస్య పండుగ నేపథ్యంలో హర్యానా అసెంబ్లీ ఎన్నికల తేదీని కేంద్ర ఎన్నికల సంఘం సవరించింది. తొలుత అక్టోబర్ 1న పోలింగ్ నిర్వహించేలా షెడ్యూల్ విడుదలైంది. అయితే బిష్ణోయ్ కమ్యూనిటీ నుంచి వచ్చిన విజ్ఞప్తులతో ఈసీ పోలింగ్ తేదీని అక్టోబర్ 5కు మార్చింది. అక్టోబర్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టాలని తొలుత నిర్ణయించినా... ఇప్పుడు ఎన్నికల తేదీని మార్చడంతో జమ్ము కశ్మీర్‌తో పాటు అక్టోబర్ 8న ఫలితాలు వెల్లడించనున్నారు. తమ మూలపురుషుడు గురు జంబేశ్వర్ స్మారకంగా బిష్ణోయ్ కమ్యూనిటీ అసోజ్ అమావాస్య పండుగను నిర్వహిస్తుంది. అక్టోబర్ 2న జరిగే ఈ వేడుకలో హర్యానాతో పాటు పంజాబ్, రాజస్థాన్‌కు చెందిన ఈ కమ్యూనిటీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొంటారు. ఈ క్రమంలో బిష్ణోయ్ వర్గానికి చెందిన వారు ఓటు హక్కును కోల్పోకూడదన్న ఉద్దేశంతో ఈసీ ఈ నిర్ణయం తీసుకుంది. అదే సమయంలో ప్రజాస్వామ్యంలో సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించాలన్న ఉద్దేశంతో పోలింగ్ తేదీలను మార్చినట్లు ఈసీ ప్రకటించింది.

## ఒక్క పాయింట్‌తో ఓటమి.. పారా ఆర్చర్ శీతల్ కల చెదిరె

ఢిల్లీ: భారత పారా ఆర్చర్ శీతల్ దేవీ కల చెదిరింది. పారాలింపిక్స్ క్వాలిఫికేషన్ రౌండ్‌లో సూపర్ గురితో రెండో స్థానంలో నిలిచిన ఆమె.. వ్యక్తిగత విభాగం 8వ రౌండ్‌లో ఓటమి పాలైంది. శనివారం జరిగిన పోటీలో చిలీ ఆర్చర్ మరియానా జునిగ చేతిలో ఒకే ఒక్క పాయింట్ తేడాతో శీతల్ ఓడింది. నువ్వా నేనా అన్నట్టు సాగిన పోరులో 137-138తో పరాజయం పాలైంది. శీతల్ తొలి సెటన్ 29-28తో గెలుపొందింది. ఇక రెండో రౌండ్‌లో జునిగ 27-26తో పైచేయి సాధించింది. మూడో రౌండ్‌లో ఇద్దరూ పోటాపోటీగా పాయింట్లు సాధించగా 27-27తో స్కోర్ సమం అయింది. ఇక నిర్ణయాత్మక నాలుగో రౌండ్‌లోనూ శీతల్, జునిగలు సమాన పాయింట్లతో ఆశ్చర్యపరిచారు.

క్వార్టర్ ఫైనల్లో సరిత

విజేతను నిర్ణయించే ఐదో రౌండ్‌లో శీతల్ ప్రత్యర్థికి గట్టి పోటీనిచ్చింది. అయితే.. చివరకు ఒకే ఒక పాయింట్‌తో 137-138తో ఊహించని విధంగా పరాజయం పాలైంది. మరోవైపు.. మహిళల వ్యక్తిగత కాంపౌండ్ ఆర్చరీలో సరిత(%ఝుతీఊ్ఝు%) ముందంజ వేసింది. 16వ రౌండ్‌లో ఇటలీకి చెందిన సర్టీని 141-135తో ఓడించి క్వార్టర్ ఫైనల్లో అడుగు పెట్టింది.

## జగన్ బాటలోనే చంద్రబాబు వైఎస్ షర్మిల విమర్శలు

అమరావతి: వైద్య, విద్యా సంస్థలకు ఎన్టీఆర్ పేరు తొలగించి మాజీ సీఎం జగన్ ఆనాడు పెద్ద తప్పు చేస్తే... ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా అదే బాటలో నడుస్తున్నారు అంటూ ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా కూటమి ప్రభుత్వం తీరును ఆమె తప్పుబట్టారు. రాష్ట్రంలో మెడికల్ కళాశాలలకు, ఆసుపత్రులకు దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరు తొలగించడాన్ని ప్రతీకార చర్యగా పేర్కొన్నారు. ఎన్టీఆర్ అయినా, వైఎస్ఆర్ అయినా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పాటుపడిన వాళ్లేనని, పాలనలో తమదైన ముద్ర వేశారని షర్మిల గుర్తు చేశారు. వారిని రాజకీయాలకు అతీతంగానే చూడాలి తప్పితే... నీచ రాజకీయాలు ఆపాదించడం ఎంతవరకు సమంజసం? అని ప్రశ్నించారు. వైఎస్ఆర్ తీసుకువచ్చిన ఫీజు రీయింబర్స్ మెంట్, రుణమాఫీ, ఉచిత కరెంటు, పెన్షన్లు ఇలా ప్రతీ పథకం దేశానికి ఆదర్శం అని పేర్కొన్నారు. ఆయన ఏదో ఒక్క పార్టీకి సొంతం కాదని స్పష్టం చేశారు. తెలుగు వారి గుండెల్లో వైఎస్ఆర్ స్థానం ఇప్పటికీ పదిలంగా ఉందని... వైసీపీ మీద ఉన్న కోపాన్ని ఆయన మీద రుద్దడం సరికాదని కూటమి ప్రభుత్వానికి హితవు పలికారు. వైసీపీలో వైఎస్ఆర్ లేడని, అది ఎన్నటికైనా వైవీ, సజ్జల, సాయిరెడ్డి పార్టీనే అని షర్మిల విమర్శించారు.

## హుస్సేన్ సాగర్ చుట్టూ స్కైవాక్ వే నిర్మాణం: రేవంత్ రెడ్డి

హైదరాబాద్: హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్ చుట్టూ స్కై వాక్ వే నిర్మిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో బౌద్ధ పర్యాటక స్థలాలను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. నాగార్జున సాగర్ బుద్ధవనంలో అంతర్జాతీయ మ్యూజియం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. బ్యాక్ వాటర్ వరకు బోటింగ్‌ను పునరుద్ధరించాలని నిర్ణయించింది. ఈ క్రమంలో, హుస్సేన్ సాగర్ చుట్టూ స్కై వాక్ వే ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. హైదరాబాద్ - నాగార్జున సాగర్ మధ్య నాలుగు లైన్ల రోడ్డును నిర్మించాలని ప్రతిపాదించారు.

## తెలంగాణలో రెండురోజులు దండిగా వానలు..



హైదరాబాద్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటికే పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాపాతం రికార్డయ్యింది. ఈ క్రమంలోనే వాతావరణశాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. మరో రెండురోజులు పలుజిల్లాల్లో అతిభారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ క్రమంలో రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది. శనివారం కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల అతిభారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లాలకు భారీ వర్షాలు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఆదివారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ రెడ్ అలెర్ట్ ప్రకటించింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, జనగాం, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను ప్రకటించింది. ఇదిలా ఉండగా.. ఇవాళ ఉదయం నుంచి తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాపాతం నమోదైంది. కామారెడ్డి, ఖమ్మం, వరంగల్, భువనగిరి, నల్గొండ జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురిశాయి. కామారెడ్డి జిల్లా బోమన్‌దేవిపల్లిలో 13.7 సెంటీమీటర్లు, ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం 12.7 సెంటీమీటర్ల వర్షం కురిసిందని టీఎస్‌డీపీఎస్ వివరించింది.

## యుద్ధ పీడిత ఉక్రెయిన్ ప్రధాని జెలెన్స్కీకి భుజం తట్టిన మోడీ.. భావోద్వేగం

న్యూఢిల్లీ: పోలాండ్‌లో రెండు రోజుల పర్యటన ముగించుకుని ప్రధాని నరేంద్ర మోడీ ఉక్రెయిన్‌కు చేరుకున్నారు. దాదాపు పది గంటల రైలు ప్రయాణం తర్వాత కీవ్ నగరంలో కాలు మోపారు. నగరంలోని భారతీయులను మోడీ కలిశారు. 'భారత్ మాతాకీ జై ' అనే నినాదాలు చేస్తూ ఎంతో ఉత్సాహంగా వారు మోడీనికి స్వాగతం పలికారు. వారి యోగక్షేమాలను ప్రధాని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడున్న మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. దాదాపు ఏడు గంటల పాటు ప్రధాని నగరంలో పర్యటించనున్నారు. ఈ సమయంలో మోడీ.. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ సమావేశంపై ఆ దేశంలో ఉత్కంఠ నెలకొంది. అంతకు ముందు భారత ప్రధాని నరేంద్ర మోడీ యుద్ధ పీడిత ఉక్రెయిన్ రాజధాని కీవ్ చేరుకోగా.. ఆయనకు ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ స్వాగతం పలికారు. 1991లో సోవియట్ యూనియన్ నుంచి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత ప్రధాని ఉక్రెయిన్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. రష్యా, ఉక్రెయిన్ మధ్య మరోసారి యుద్ధ వాతావరణం పెరిగిన తరుణంలో మోడీ పర్యటన కీలకంగా మారనుంది. దీనికి సంబంధించిన ఓ వీడియో బయటకు వచ్చింది. ఇందులో నేతలిద్దరూ ఆలింగనం చేసుకున్నారు. ఇద్దరు నాయకులు ముందుకు సాగారు. అక్కడ టీవీ స్క్రీన్ ఏర్పాటు చేశారు. 'మే 2022 లో ఖార్కివ్‌లో జరిగిన బాంబు దాడిలో 5 నెలల చిన్నారి మరణించింది.' అని టీవీ స్క్రీన్ పై రాశారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో అమరులైన ఉక్రెయిన్ సైనికులకు ప్రధాని మోడీ నివాళులర్పించారు.

## మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లికి బెయిల్

**అమరావతి,:** మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఎన్నికల టైమ్‌లో టీడీపీ ఏజెంట్ నంబూరి శేషగిరిరావుపై దాడి కేసు, పోలింగ్ తర్వాత కారంపూడిలో సీఐ నారాయణస్వామిపై దాడి కేసుల్లో పిన్నెల్లికి ఏపీ ఉన్నత న్యాయస్థానం బెయిల్ ఇచ్చింది. షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ ఏపీ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. పాస్ పోర్ట్ సమర్పించాలని పిన్నెల్లికి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. విచారణ అధికారి దగ్గరకు వారానికి ఒకసారి వెళ్లి సంతకం చేయాలని షరతు విధించింది.50 వేలతో రెండు పూచీ కత్తులు సమర్పించాలని, దేశం విడిచి వెళ్లొద్దని పిన్నెల్లికి హైకోర్టు ఆదేశించింది. షరతులకు కట్టుబడి ఉంటానని.. బెయిల్ ఇవ్వాలని పిన్నెల్లి కోరగా ఈ మేరకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన నేపథ్యంలో నెల్లూరులోని కేంద్ర కారాగారం వద్ద పోలీసులు అప్రమత్తమయ్యారు. జైలు వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఏడాది మే 13వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఈవీఎంలు ధ్వంసం చేసిన ఘటనలు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పై ఈవీఎం ధ్వంసం చేసిన కేసు, హత్యాయత్నం వంటి కేసులు నమోదయ్యాయి. దీంతో పిన్నెల్లిని పోలీసులు కొన్ని నెలల క్రితం అరెస్ట్ చేశారు. జూన్ 26 నుంచి పిన్నెల్లి నెల్లూరు జైలులోనే ఉన్నారు. ఎన్నికల టైమ్‌లో టీడీపీ ఏజెంట్ నంబూరి శేషగిరిరావుపై దాడి కేసు, పోలింగ్ తర్వాత కారంపూడిలో సీఐ నారాయణస్వామిపై దాడి కేసులో బెయిల్ ఇవ్వాలని పిన్నెల్లి పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఆయన తనకు బెయిల్ ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తరఫున న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. ప్రభుత్వం తరఫున న్యాయవాదుల వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం తీర్పు రిజర్వ్ చేసింది. నేడు పిన్నెల్లికి బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# 25 వేల టీచర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి..



మొదటి పేజీ తరువాయి

అసలు ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్య ఎందుకు తగ్గుతుందో గుర్తించి ఆ సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం నిద్రావస్థలో ఉండటంతోనే ఈ దుస్థితి దాపురించిందన్నారు.

25 వేల టీచర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి..

ప్రధానంగా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టీచర్ల సంఖ్య లేకపోవటంతోనే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు తగ్గుతున్నాయని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో దాదాపుగా 25 వేల టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెంటనే వాటిని భర్తీ చేయాల్సిన అవసరముందన్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వమే సమస్యలను సృష్టిస్తోందని మండిపడ్డారు. విద్యార్థులు లేరంటూ స్కూళ్లను మూసివేయటం, టీచర్లను డిప్యూటేషన్ మీద ఇతర స్కూళ్లకు పంపించటంతో చాలా చోట్ల విద్యార్థులకు ప్రభుత్వ విద్య దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు. దీనికి తోడు సరైన మౌలిక వసతులు లేకపోవటం, నాణ్యమైన ఆహారాన్ని అందించకపోవటం, స్కూళ్లలో, సంక్షేమ వసతి గృహాల్లో శుభ్రత, భద్రత లేని పరిస్థితి నెలకొనటంతో ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలంటేనే తల్లితండ్రులు భయపడే పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని దుయ్యబట్టారు.

నాణ్యమైన విద్య అందించడం ప్రభుత్వ బాధ్యత

గత కొన్ని రోజులుగా గురుకుల స్కూళ్లలో జరుగుతున్న సంఘటనలు, వసతి గృహాల్లో విషాహారం, భద్రత లేని పరిస్థితులు, విద్యార్థులు లేరంటూ స్కూళ్లను మూసివేస్తున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ఇది తెలంగాణ సమాజానికి ఎంతమాత్రం మంచిది కాదని కేటీఆర్ అన్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించటం ప్రభుత్వం బాధ్యత. ఆ బాధ్యత నుంచి తప్పించుకునేందుకు రేవంత్ సర్కార్ కుంటి సాకులు వెతుక్కుంటుందని కేటీఆర్ విమర్శించారు.

మౌలిక వసతుల కల్పనకు రూ. 7,289 కోట్ఉల కేటాయించాం..

కేసీఆర్ పదేళ్ల పాలనలో ప్రభుత్వ విద్యను ప్రోత్సహించేందుకు ఎన్నో కార్యక్రమాలను చేపట్టిన విషయాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. గతంలో ఎప్పుడు లేని విధంగా వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలను ప్రారంభించటంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించామని గుర్తు చేశారు. ప్రభుత్వ వసతి గృహాల్లో సన్న బియ్యంతో భోజనం పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియాన్ని ప్రవేశ పెట్టి ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా విద్యా భోదన చేపట్టేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. అంతే కాకుండా మన ఊరు- మన బడి పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, నాణ్యమైన విద్యను అందిచేందుకు దాదాపు రూ. 7,289 కోట్ల రూపాయలను కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటీ (సీఎస్ఆర్) ఫండ్స్ ద్వారా కూడా పాఠశాలకు పక్కా బిల్డింగ్‌లను ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు వ్యవస్థగతంగా తీసుకోవాల్సిన అన్ని చర్యలపై కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. స్కూళ్లలో డ్రాపౌట్స్‌ను నివారించేందుకు బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని కూడా తెచ్చామన్నారు. ఫలితంగానే గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల కోసం పోటీ పడే పరిస్థితి వచ్చిందన్నారు.

పేద విద్యార్థులు చదువుకోవడం రేవంత్‌కు ఇష్టం లేనట్టుంది..

కేసీఆర్ వేసిన బాటను మరింత పటిష్టం చేయాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సోయి లేకుండా ప్రవర్తిస్తోందన్నారు. స్కూళ్లలో విద్యార్థుల ప్రవేశాలు తగ్గి పోవటానికి కారణాలను అన్వేషించి వాటి నివారణపై దృష్టి పెట్టకుండా స్కూళ్లను మూసివేయటమేమిటనీ ప్రశ్నించారు. అంటే పేద, మధ్య తరగతి విద్యార్థులు చదువు కోవటం రేవంత్ రెడ్డి సర్కార్‌కు ఇష్టం లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను సృష్టించి తద్వారా విద్యార్థులు లేరంటూ స్కూళ్లను మూసివేయాలని భావిస్తున్నారా అని కేటీఆర్ నిలదీశారు. అత్యంత ప్రాధాన్యమైన ఈ అంశాన్ని ఇంత నిర్లక్ష్యం చేస్తుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు.

విద్యా శాఖకు మంత్రిని కేటాయించాలి..

అసలు విద్యా వ్యవస్థలో ఏం జరుగుతుందో ఈ ముఖ్యమంత్రికి తెలుసా అని కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రి లేడు. ముఖ్యమంత్రికి విద్యా వ్యవస్థపై పట్టింపు లేదు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఈ సీఎంకు రాజకీయాలు, డైవర్షన్ టాక్టిక్స్ తప్ప ప్రజల సమస్యలపై సోయి ఉందా అని కేటీఆర్ అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఈ అంశంపై దృష్టి పెట్టాలని కేటీఆర్ సూచించారు. వెంటనే విద్యాశాఖకు మంత్రిని నియమించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గటానికి కారణాలు, ప్రభుత్వ విద్య ను బలోపేతం చేయటానికి తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేసేందుకు విద్యావేత్తలు, మంత్రులతో కూడిన కమిటీ వేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

### విద్యారంగ సమస్యలపై ఆందోళనలు చేపడుతాం..


ప్రభుత్వం వెంటనే విద్యారంగ సమస్యలపై దృష్టి సారించకపోతే బీఆర్ఎస్ పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతుందని హెచ్చరించారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు ప్రభుత్వ విద్యను దూరం చేస్తామంటే ఎట్టిపరిస్థితుల్లో సహించేది లేదన్నారు. ప్రభుత్వం అందించే విద్య పైనే ఆధారపడిన నిరుపేద లక్షలాది విద్యార్థుల తల్లితండ్రులకు అన్యాయం చేస్తామంటే వారే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని కేటీఆర్ అన్నారు.

# మనిషితనం మాయమైందా



సమాజం సహించలేని కొన్ని ఘటనలు ఆవేదన కలిగిస్తాయి. ఆగ్రహం రప్పిస్తాయి. చట్టాలెన్ని ఉన్నా ఆగకుండా సాగుతున్న అకృత్యాలపై ఏమీ చేయలేమా అన్న ఆక్రోశం రగిలిస్తాయి. కోల్‌కతా వైద్యశిక్షణార్థి 'అభయ' ఘటన నుంచి దేశం ఇంకా తేరుకోక ముందే, మహారాష్ట్రలోని థానే జిల్లా బద్లాపూర్‌లో పసిపిల్లల పాఠశాలలో నాలుగేళ్ళ వయసు చిన్నారులు ఇద్దరిపై పాఠశాల పనివాడి అమానుష కృత్యం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆ ఘటన వివరాలు వింటుంటేనే మనసు వికలమవుతుంది. ప్రజా నిరసనల రీత్యా మహారాష్ట్ర సర్కార్ ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది సరే, పిల్లలకు బడిలోనే భద్రత లేకపోతే ప్రతి ఒక్కరికీ విద్యాహక్కు గురించి చర్చిస్తే ఏమి లాభమన్న బొంబాయి హైకోర్ట్ తాజా వ్యాఖ్యలు నిష్ఠురమైనా నిజమే. ఇప్పుడిక ప్రతి స్కూలులో నెలరోజుల్లోగా సీసీ టీవీ కెమెరాలు పెట్టాలి, వారంలో మూడుసార్లైనా ఆ ఫుటేజ్‌ను పరిశీలించాలి లాంటి సర్కారీ ఆదేశాలు షరా మామూలే. కానీ, కోల్‌కతా నుంచి బద్లాపూర్ దాకా అన్నిచోట్లా రాజ్యవ్యవస్థ చేతిలో ప్రజావిశ్వాసం కుప్పకూలడం సమకాలీన భారత విషాదం. పసిపిల్లలపై అకృత్యం జరిగితే, ఆ తల్లితండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయడానికి సహకరించడానికి బదులు సదరు 'ఆదర్శ విద్యాలయం' ఘటనను కప్పిపుచ్చేందుకు ప్రయత్నించడం విషాదం. విద్యాబుద్ధుల కోసం బడికి పిల్లల్ని పంపి, వారు అక్కడ భద్రంగా ఉంటారని భావించే కన్నవారికి ఇది భరించలేని కష్టం. పైగా, ఫిర్యాదు దాఖలుకు వారిని 11 గంటల పైగా వేచి ఉండేలా చేయడం దేనికి సంకేతం? ఇలాంటి ఘటనల్లో పాఠశాల వారినీ బాధ్యుల్ని చేస్తూ, 'పోక్సో' చట్టం కింద కేసు కట్టాలి. ఆ కనీస బాధ్యతను సైతం పోలీసులు విస్మరించడం క్షమించరాని దుర్మార్గం. చివరకు బొంబాయి హైకోర్ట్ ఆ లోపాన్ని ఎత్తిచూపాల్సి వచ్చింది. 'అభయ' ఘటనలోనూ అచ్చంగా ఇలాంటివే జరిగాయి. ఇలాంటి ఆటవిక చర్యలు ఎక్కడ జరిగినా జెండాలకు అతీతంగా రాజకీయ పక్షాలన్నీ ముక్తకంఠంతో ఖండించాల్సి ఉండగా, స్వీయ రాజకీయలబ్ధికై ప్రయత్నించడం సిగ్గుచేటు. కోల్‌కతా ఘటనపై రచ్చ చేసే పార్టీ బద్లాపూర్‌పై నోరు మెదపదు. త్వరలో ఎన్నికలు జరగనున్న మహారాష్ట్రలోని బద్లాపూర్‌పై హంగామా చేసేవారు కోల్‌కతా ఘటనపై కంటితుడుపుకే పరిమితమవుతారు. రాజ్యాంగబద్ధ హోదాలోని బెంగాల్ గవర్నర్ టీవీ డిబేట్లలో కూర్చొని రాష్ట్ర సర్కార్‌ను దూషిస్తూ ఇంటర్వ్యూలిస్తుంటే ఏమనుకోవాలి? సమాజం సిగ్గుతో తలదించుకోవాల్సిన ఘటనలపైనా నిజాయతీ వదిలేసి నీచ రాజకీయాలు చేస్తే దేశం ఏటు పోతుంది ఉవ్వెత్తున ఎగసిపడ్డ భారీ నిరసనల నేపథ్యంలో కోల్‌కతా అంశంపై సుప్రీమ్ కోర్ట్, బద్లాపూర్ ఘటనపై బొంబాయి హైకోర్ట్ తమకు తాము స్వచ్ఛందంగా విచారణ చేపట్టడమే ఒకింత ఊరట. న్యాయవ్యవస్థ పట్ల సామాన్యుల్లో మినుకు మినుకుమంటున్న ఆశాదీపానికి కోర్టు చొరవ ఒక చిన్న కాపుదల. ఇవాళ దేశంలో రోజూ 90 అత్యాచారాలు జరుగుతున్నాయి. ఆనక హత్య చేసి, అడ్డు తొల గించడాలూ పెరిగిపోతున్నాయి. నోరు విప్పి చెప్పుకోలేని వారి పట్ల నీచప్రవర్తనలూ పెచ్చరిల్లుతున్నాయి. మన మధ్యే మామూలు వ్యక్తుల్లా తిరుగుతున్న మానవ మృగాలను నిరోధించడం కఠిన సమస్యే. అయితే, మనసుంటే మార్గాలుంటాయి. మహిళలు, పిల్లల కోసం 'మినీ - పోలీస్ స్టేషన్ల'ను ఏర్పాటు చేయాలని మహారాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సంఘం లాంటివి సిఫార్సు చేస్తున్నాయి. సుప్రీమ్ కోర్ట్ గురువారం బెంగాల్ సర్కార్‌కు ముక్కచీవాట్లు పెట్టిన నేపథ్యంలో సీఎం మమత సైతం తీవ్రతను అంగీకరించారు. అత్యాచార నేరాలపై అత్యంత కఠిన చట్టాలు చేయాలనీ, ఇలాంటి కేసుల్ని 15 రోజుల్లో పరిష్కరించేలా ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు పెట్టాలనీ ప్రధానిని కోరారు. అంతకన్నా ముందు సమాజంగా మనం ఆత్మశోధన చేసుకోవాలి. 2012 నాటి 'నిర్భయ' ఘటన తర్వాత కఠినచట్టాలు చేసినా పరిస్థితులు మారలేదంటే లోపం ఎక్కడున్నట్టు? వావివరుసలు లేవు, వయసులో చిన్నాపెద్దా విచక్షణ లేదు, చట్టం పట్ల భయభక్తులు అసలే లేవు. ఇలా ఉచ్చం నీచం మరిచి, చివరకు చిన్నారులపైనా మనుషులు మృగాలుగా మారడానికి దారి తీస్తున్న సాంఘిక, మానసిక పరిస్థితుల్ని లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. మన వెనకాలే ఊడలు దిగుతున్న ఈ వికృత ధోరణిని పెంచి పోషిస్తున్న మన వినోద, వినిమయ సంస్కృతులు, వైయక్తిక ప్రవర్తనల్ని సమీక్షించుకోవాల్సి ఉంది. ఈ భూతాన్ని ఆపేదెలా అని సత్వరమే ఆలోచించాల్సి ఉంది. ఇప్పటికీ ఆడవాళ్ళను ఆటవస్తువులుగా చూసే సామాజిక వైఖరి, మగవాళ్ళు ఏం చేసినా చెల్లుతుందనే ఆధిపత్య భావజాలం లాంటి అనేక అంశాల్లో మనం మారాల్సి ఉంది. కోర్టుల చొరవ, ఆదేశాలతో రానున్న రోజుల్లో కోల్‌కతా కేసు, బద్లాపూర్ కేసులు త్వరితగతినే తేలితే తేలవచ్చు. నిందితులకు కఠిన శిక్షలూ ఖాయం కావచ్చు. కానీ, దేశవ్యాప్తంగా సంచలనమైన ఈ ఒకటి రెండు కేసుల్లోనే కాదు... వెలుగులోకి రాని వందల ఘటనలకు మూలకారణమైన మౌలిక అంశాలపై మనం ఎప్పటికి కళ్ళు తెరుస్తాం? సాక్షాత్తూ శిష్యులపై రేప్‌తో 20 ఏళ్ళ జైలుశిక్ష అనుభవిస్తున్న డేరా బాబాకు హర్యానాలో ఎన్నికల వేళ పదేపదే పెరోల్ ఇస్తూ పోతుంటాం. గత నాలుగేళ్ళలో 234 రోజులు ఆయన జైలు బయటే ఉన్నారు. మైనర్ బాలిక రేప్ కేసులో జీవిత ఖైదులో ఉన్న మరో బాబా ఆశారామ్ బాపూను ఆయుర్వేద చికిత్సకై తాజాగా బయటకు వదులుతాం. అన్ని వ్యవస్థలనూ నీరుగార్చి, అధికారం సహా అనేక బలహీనతలతో పాలకులు చేసే ఈ పాపాలన్నీ శాపాలు కాక మరేమవుతాయి? జనం మూడోకన్ను తెరవాల్సిన సమయం వచ్చింది.

# జిల్లాకు రూ.3 కోట్లు ప్రకటించిన సీఎం



అమరావతి: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ఈ అర్ధరాత్రి విశాఖపట్నం-గోపాలపూర్ మధ్య కళింగపట్నం వద్ద తీరం దాటే అవకాశం ఉందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) అమరావతి విభాగం వెల్లడించింది. మరోవైపు రుతుపవన ద్రోణి కూడా కొనసాగుతుండడంతో, గత రాత్రి నుంచి ఏపీలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదైంది. ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో అత్యధికంగా 21.95 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. గుంటూరు జిల్లా తెనాలిలో 17.8, మంగళగిరిలో 15.4, ఏలూరు జిల్లా నూజివీడులో 15, బాపట్ల జిల్లాలో 11, పల్నాడు జిల్లాలో 10, కృష్ణా జిల్లాలో 9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. కాగా, రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తుండడంతో సీఎం చంద్రబాబు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులు, సహాయ చర్యలపై సమీక్షిస్తున్నారు. సీఎస్, డీజీపీ, మంత్రులు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో చంద్రబాబు మరోసారి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. సహాయ చర్యల కోసం జిల్లాకు రూ.3 కోట్ల చొప్పున తక్షణ సాయం అందిస్తున్నట్టు ప్రకటించారు. భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో 8 మంది చనిపోయినట్టు అధికారులు వివరించారు. బాధిత కుటుంబాలకు సీఎం చంద్రబాబు రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. రాష్ట్రానికి భారీ వర్ష సూచన ఉన్నందున ప్రతి ప్రభుత్వ విభాగం పూర్తి అప్రమత్తతతో ఉండాలని చంద్రబాబు నిర్దేశించారు. వాయుగుండం ఈ రాత్రికి తీరం దాటనున్న నేపథ్యంలో, ఉత్తరాంధ్ర ప్రజలను అప్రమత్తం చేయాలని, ఉత్తరాంధ్ర జిల్లాల కలెక్టర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వాయుగుండం తీరం దాటేటప్పుడు 55 నుంచి 65 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని అధికారులు తెలిపారు. వాయుగుండం తీరం దాటే వేళ గాలులపై స్పష్టమైన అంచనాలతో ఉండాలని సీఎం చంద్రబాబు అధికార వర్గాలకు సూచించారు. వాయుగుండం వేగం, ప్రయాణ దిశకు అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. నష్టం తగ్గించేలా అధికారుల పనితీరు ఉండాలని పేర్కొన్నారు. వర్షాలు తగ్గే వరకు బయటికి రావొద్దని చంద్రబాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భారీ వర్ష సూచన నేపథ్యంలో, ప్రజలు రేపు కూడా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. పట్టణాల్లో నీరు నిలిచిన చోట తక్షణ చర్యలు తీసుకోవాలని, నీటి ప్రవాహాలకు ఉన్న అడ్డంకులను పొక్లెయిన్లతో తొలగించాలని ఆదేశించారు. ఓపెన్ డ్రెయిన్లు ఉండే చోట హెచ్చరికలు జారీ చేయాలని స్పష్టం చేశారు. వరద ప్రాంతాల్లో వాగులపై వాహనాలను అనుమతించవద్దని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వంతెనలపై రాకపోకలు నిలిపివేయాలని సూచించారు. కాగా, విజయవాడ రోడ్ల నుంచి నీటిని బయటకు పంపే చర్యలను అధికారులు సీఎంకు వివరించారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా సీఎం పేర్కొన్నారు. విద్యుత్ సమస్యలపై ఫిర్యాదు వచ్చిన వెంటనే స్పందించాలని తెలిపారు. తుపాను భవనాలు సిద్ధం చేసి ప్రజల పునరావాసానికి ఏర్పాట్లు చేయాలన్నారు. భారీ వర్షాలున్న జిల్లాల్లో స్కూళ్లకు సెలవులు ప్రకటించాలని చంద్రబాబు ఆదేశించారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల చిన్న ఘటన జరిగినా సహించేది లేదని తేల్చి చెప్పారు. హుద్ హుద్ తుపాను సమయంలో అమలు చేసిన విధానాలను అనుసరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## టేకులపల్లి మండల తహసిల్దారుకు వినతి పత్రం



ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలకుఅభివృద్ధిలో,అధికారంలో ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్

టేకులపల్లి **(గౌతమ్ న్యూస్):** ఈరోజు షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట,జేఏసీ ఆధ్వర్యంలో బోడు రోడ్డు నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ కార్యాలయంలో సూపర్డెంట్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట,జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్, షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ రాష్ట్ర కన్వీనర్ గుగ్గిళ్ల పిరన్నలు, ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల తొలగించిన స్థానిక రిజర్వేషన్లు తిరిగి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలను బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు.ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలకు అభివృద్ధికి,అధికారానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించి ఆదుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కలు న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏజెన్సీ ప్రాంత ఇల్లు లేని ఎస్సి కులాల పేదలకు ఇండ్లు ఇచ్చిన దాఖలాలు ఉన్నాయి. ఎస్సీ రైతులకు మ్యానువల్ పహానిద్వారా బ్యాంకుల్లో పంట రుణాలు పొందినారు. జడ్పిటిసి,ఎంపీటీసీలు దామాషా ఆధారంగా ఉదాహరణకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధి ఏజెన్సీ మండలాల్లో 8 జెడ్పిటిసిలు, 41 ఎంపీటీసీలు ఉండేవని తెలియజేశారు. ఐ టి డి ఏ పరిధిలో ఎస్సీ కులాలకు ఐదు శాతం రిజర్వేషన్ విద్యా ఉద్యోగ అవకాశాలు ఉండేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి 2014 స్థానిక రిజర్వేషన్ ఆధారంగా 2024 స్థానిక ఎన్నికల రిజర్వేషన్ అమలు చేసి ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలకు దామాషా ఆధారంగా న్యాయం చేయాలని ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలను గుర్తించి నామినేట్ పదవులు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎస్సీ కులాల నిరుద్యోగులకు, నిరుపేదలకు సంక్షేమ రుణాలు మంజూరు చేసిన విధంగానే కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుద్యోగ,నిరుపేద ఎస్సీలను ఆదుకోవాలని అన్నారు.కార్యక్రమానికి షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాటం జేఏసీ రాష్ట్ర నాయకులు ఎనగంటి కృపాకర్, కన్నం చంద్రయ్య,చలగొల్ల వెంకన్న, ఈదురు సైదులు, గుగ్గిళ్ల వినీత్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మెంతిని ప్రభాకర్, మీసాల రాములు, కీసర సమ్మయ్య,కుంపటి పిలీప్ తదితరులు పాల్గొన్నారు.




## అడవి శాఖ అధికారి ని సన్మానించిన

### బిఆర్ఎస్ నాయకులు!!



టేకులపల్లి **(గౌతమ్ న్యూస్):** టేకులపల్లి గత 31 సంవత్సరాలు నుండి వివిధ ప్రాంతములలో తన ఉద్యోగ బాధ్యతను నిర్వహిస్తూ అడవి శాఖలో గార్డెన్ నుండి సెక్షన్ అధికారి వరకు ఎనలేని సేవలు చేసి. అధికారుల మన్నలు పొందిన ఉన్నతాధికారి సపావత్ పిచ్చయ్య ను బిఆర్ఎస్ నాయకులు పూలదండ వేసి శాలువాతో సత్కరించారు,అనంతరం పిచ్చయ్య చేసినటువంటి సేవలు కొనియాడుతూ తన 31 సంవత్సరలలో అనేక బహుమతులు అందుకున్నారని వారు తెలియజేస్తూ, పిచ్చయ్యకు ఉద్యోగ విరమణ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొమ్మర్ల వరప్రసాద్ గౌడ్, మాజీ ఎంపీపీ భూక్యా రాధా, సైదులు , మండల ఉపాధ్యక్షులు చీమల సత్యనారాయణ, ఫారెస్ట్ అధికారులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరాలు

### ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

టేకులపల్లి**(గౌతమ్ న్యూస్):** టేకులపల్లి,మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే మరియు కోయగూడెం ఆశ్రమ పాఠశాలలో మండల వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలోని వైద్య బృందం వైద్య శిబిరాలు నిర్వహించి అవసరమైన పిల్లలకు చికిత్సను అక్కడే అందించి పిల్లలకు ఈ సీజన్ లో వచ్చే వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరిగింది , కీటకాల ద్వారా వచ్చే వ్యాధులపై, కలుషితమైన ఆహారం నీటి ద్వారా వచ్చే వ్యాధులపై ,గాలి ద్వారా వచ్చే అంటు వ్యాధుల పై చర్మ సంబంధమైన అంటూ వ్యాధులపై అవగాహన కల్పించి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది వ్యాధులు వ్యాపించే విధానం వ్యాధులు రాకుండా మన జీవనశైలి ఎలా ఉండాలో చిన్నప్పటి నుండే అవగాహన కలిగి ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించడం చిన్న వయసు నుంచే అలవర్చుకోవాలని మిగిలిపోయిన అన్నం ఆహార పదార్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయడం ద్వారా ఈగలు పెరిగే అవకాశం ఉంది కాబట్టి వ్యర్థాలను డస్ట్ బిన్ లో వేయడం అలవర్చుకోవాలని, ఆహారం తీసుకోవడానికి ముందు మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత చేతులు అత్యంత పరిశుభ్రంగా కడుక్కోవాలని జలుబు దగ్గు లాంటి వ్యాధులు ఉన్నవాళ్లు మాస్కులు ధరించాలని అలాగే వదులుగా ఉన్న బట్టలు ధరించాలని తడిగా ఉన్న బట్టలు ధరించకూడదని క్లోరినేషన్ చేసిన నీటిని వాడుకోవడం ద్వారా చర్మవ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని ఆటలాడుకోవడం ద్వారా శారీరక మానసిక ఆరోగ్యం పెంచుకోవచ్చని ఆటలాడుకునేటప్పుడు తగిన రక్షణ చర్యలు కూడా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు, ఆకుకూరలను కాయ కూరలను 15 నిమిషాలు ఉప్పు నీటిలో నానబెట్టిన తర్వాత పరిశుభ్రంగా కడిగిన తర్వాతనే వంటకు ఉపయోగించాలని వంట వారికి సూచించారు ఈ కార్యక్రమంలో ఎంజేపీ ప్రధానోపాధ్యాయులు రవీందర్ రావు, కోయగూడెం ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమర్ సింగ్, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, పబ్లిక్ హెల్త్ నర్స్ చంద్రకళ, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ధరణి, రేష్మ హెల్త్ సూపర్వైజర్లు కౌసల్య, సింగ్ పోరండ్ల శ్రీనివాస్, నాగు బండి వెంకటేశ్వర్లు, ఏఎన్ఎంలు వెంకటరమణ, రమాకుమారి, సులోచన, చంద్రకళ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## అనారోగ్యంతో బాధపడుతున్న బాధితునికి ఆర్థిక సాయం అందజేసిన

### ప్రముఖ సంఘ సేవకులు

### తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా



నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్):** శివ్వంపేట మండలం బిక్య తాండకు చెందిన ధనవత్ కూన్య నాయక్ కిడ్నీ వ్యాధి సమస్యతో బాధపడుతున్న విషయాన్ని, తాండవాసులు ద్వారా తెలుసుకొని,అతనికి పరామర్శించిన ప్రముఖ సంఘ సేవకులు, తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా,అతనికి చికిత్స నిమిత్తం ఆర్థిక సాయం నగదు, 8000 వేల రూపాయలు అందజేశారు, ఈ కార్యక్రమంలో, గ్రామ కమిటీ అధ్యక్షులు మోహన్ నాయక్,సురేష్ నాయక్,లాలూ నాయక్, మాజీ వార్డ్ మెంబర్ కిషన్ నాయక్,బాల్ సింగ్,తదితరులు పాల్గొన్నారు.

# మచ్చ లేకుండా మంచి పేరు తేవాలి!!

### సత్ఫలితాలు ఇస్తున్న ఫ్రెండ్లీ పోలీస్!!

### తెలంగాణ పోలీస్ వ్యవస్థపై ప్రజల ప్రశంసం!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్):** పోలీసులంటే భయం ఒకనాటి మాట కానీ నేడు తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం అమలు చేసిన ఫ్రెండ్లీ పోలీసు వ్యవస్థ సత్ఫలితాలనుస్తూ ప్రజల్లో విశ్వాసాన్ని నమ్మకాన్ని ధైర్యాన్ని నింపుతూ పోలీసులు ప్రజలకు కల్పిస్తూ పోలీసులు దగ్గరయ్యారు, పోలీస్ స్టేషన్ వెళ్లాలంటే ఒకనాడు భయభ్రాంతులకు గురవుతున్న రోజులలో ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ ప్రజలలో ధైర్యాన్ని నింపుతూ నేరుగా ఫిర్యాదుదారులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసే స్థాయికి వచ్చారు, శాంతి భద్రతలే లక్ష్యంగా ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని నిత్యం చాలీచాలని జీతాలతో







ఉరుకులు పరుగులు పెట్టిస్తున్న పోలీసు ఉద్యోగం పోలీసులలో కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది, ఎప్పుడు ఏం జరిగినా 24 గంటల్లో పోలీసులు స్పందించి ప్రజలకు రక్షణ కవచంగా నిలుస్తూ రక్షక బటులుగా పేరు తెచ్చుకుంటున్నారు, ఎక్కడో ఒకచోట కొంతమంది పోలీసులు చేస్తున్న వీరంగం అరాచకాలు ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థకు మాయని మచ్చ తెచ్చి పెడుతున్నాయి, తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 844 పోలీస్ స్టేషన్లో ఉండగా 19, 982 వాహనాలు వెహికల్స్ ఉన్నాయి అందులో 5966 వాహనాలు మాత్రమే పోలీస్ స్టేషన్లో ఉన్నాయి, తెలంగాణలో రాష్ట్ర పోలీస్ శాఖ చట్టాన్ని అమలు చేసేందుకు గత ప్రభుత్వం 33 రెవిన్యూ జిల్లాల్లో రెండు లేదా అంతకంటే ఎక్కువ సబ్ డివిజన్లు, అనేక చోట్ల పోలీస్ సర్కిల్ లు ఉన్నాయి, ప్రతి మండల కేంద్రంలో సబ్ ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి పోలీస్ స్టేషన్లో బాధ్యత వహిస్తారు పోలీస్ స్టేషన్ అనేది పోలీసింగ్ వ్యవస్థలో ని ప్రాథమిక విభాగం నేరాలు నిర్వహించడం గుర్తించడం చట్టాన్ని సమర్థంగా అమలు చేయడం రక్షణ విధులను నిర్వహించడం రాజ్యాంగ అధికారులు ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులకు భద్రత ఏర్పాట్లు చేయడం వంటి బాధ్యతలను పోలీస్ స్టేషన్లు చూసుకుంటాయి శాంతిభద్రతలు సజావుగా ఉండే విధంగా పరిపాలన సాఫీగా జరుగుతూ జనజీవనం ప్రశాంతంగా జీవించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యం అప్పుడే ప్రగతిశీల సమాజం రూపుదిద్దుకుంటుంది, రాష్ట్రంలో ప్రజల సుఖసంతోషాలతో జీవించాలని గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి ప్రస్తుత మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు ఫ్రెండ్లీ పోలీసు వ్యవస్థను ప్రవేశ పెడుతూ ప్రతి పోలీస్ స్టేషన్లో నేరస్తుల దగ్గర ఫిర్యాదు దారుల దగ్గర డబ్బులు వసూలు చేయకుండా ప్రతి పోలీస్ స్టేషన్ కు ప్రతినెల కాగితాల ఖర్చులు, డీజిల్ పెట్రోల్, తిండి ఖర్చులకోసం పోలీసులు ఇబ్బంది పడకుండా జిల్లా స్థాయిలో గతంలో ఉన్న 3000 రూపాయలను ఏకంగా 50 వేల రూపాయలకు పెంచారు, అదేవిధంగా మండల కేంద్రాల్లోని పోలీస్ స్టేషన్లో గతంలో ఉన్న 2000 రూపాయల సహాయాన్ని ఏకంగా 25 వేలకు పెంచుతూ పోలీస్ స్టేషన్లో ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం ఈ నిధులను విడుదల చేస్తుంది, అయినా కొన్నిచోట్ల పోలీసులు ఫిర్యాదు దారుల నుంచి నేరస్థుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి, ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ ఉన్నప్పటికీ తెలంగాణలో ఇప్పటికీ అక్కడక్కడ పోలీసులు ఆడిందే ఆట పాడినదే పాట అనే రీతిలో తమ బాధ్యతలను విస్మరించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి, రాష్ట్రంలో గతంలో కంటే గత పది సంవత్సరాల నుంచి బెస్ట్ పోలీసు వ్యవస్థగా తెలంగాణ ఫ్రెండ్లీ పోలీస్ పేరు తెచ్చుకోవడం గర్వించదగ్గ విషయం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్



దేవాలయాలుగా మర్యాద కేంద్రాలుగా రూపుదిద్దుకోవడంలో పోలీసులు విజయం సాధించారు, క్రాంతి భద్రతల కోసం ముఖ్యంగా మహిళల వేధింపుల కోసం ప్రత్యేకంగా షీ టీమ్స్ ఏర్పాటు చేసి ఎక్కడ చూసినా మహిళా వేధింపులను తక్షణమే పోలీసులు అరికట్టి నిందితులను కటకటాల పాలకు గురి చేస్తున్నారు, మహిళా వేదికల



కోసం హెల్ప్ లైన్ 1930 ప్రవేశపెట్టగా మహిళ గృహహింస లైంగిక వేదిక ప్రభుత్వం హెల్ప్ లైన్ నెంబర్ 181 అత్యవసర సమయంలో సహాయం కోసం 100 డయల్ వంటి టోల్ ఫ్రీ నెంబర్లతో పాటు చిన్నపిల్లలు వేధింపుల కోసం 1098 హెల్ప్ లైన్ నెంబర్లను తెలంగాణ పోలీస్ శాఖ ప్రజల కోసం అమలు చేస్తుంది, ఈ మధ్యకాలంలో రాష్ట్రంలో విచ్చలవిడిగా కొనసాగుతున్న సైబర్ క్రైమ్, మాదకద్రవ్యాలు, (డ్రగ్స్) నియంత్రణ కోసం పోలీసులు ఎల్లవేళలా దృష్టి కేంద్రీకరించి సైబర్ క్రైమ్ నేరాలతో పాటు మాదకద్రవ్యాల నియంత్రణ కోసం నడుము బిగించి పనిచేస్తున్నారు, రాష్ట్రవ్యాప్తంగా 142917 కేసులు నమోదు కాగా 100 డయల్ కి 13 లక్షల ఫిర్యాదులు షీ టీమ్స్ ఫిర్యాదులు 6,157 వచ్చినట్లు పోలీసు వర్గాలు తెలిపారు, ప్రతి పోలీస్ స్టేషన్లో రిసెప్షనిస్టుల కు వచ్చిన ఫిర్యాదులు 5,58,524 ఫిర్యాదులు వచ్చినట్లు పోలీసు అధికారులు తెలిపారు, ఫ్రెండ్లీ పోలీసులు వ్యవస్థను మరింత పటిష్టం చేసి తెలంగాణలో అక్కడక్కడ జరుగుతున్న ఫ్రెండ్లీ పోలీసులు ప్రజలను చిత్రహింసలకు గురి పెట్టడం విచక్షణ రహితంగా కొట్టడం వంటి సంఘటనలను నిర్మూలించి అక్కడక్కడ జరుగుతున్న అవినీతిని అరికట్టాలని పెండ్లి పోలీస్ వ్యవస్థకు మచ్చ తీసుకురాకుండా మంచి పేరు తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు,

# గజ్జ గల్లుమన్నది పూరి గుడిసెకు కు తూట్లు!!

### తెలంగాణ కళాకారుడు ఇల్లుకు చిల్లులు!!

### నీట మునిగిన కళాకారుని ఇల్లు!!

### పట్టించుకోని పాలక ప్రభుత్వాలు!!

### కళాకారుల ఉద్యోగాల్లో అన్యాయం!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం చిన్న కొత్తపల్లి గ్రామం గత 20 సంవత్సరాలు నుంచి కళా సంస్కృతిక కార్యక్రమాలు గత ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లడంలో కళారూపాలు పాటల రూపంలో ఆనాటి తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాం నుంచి నేటి వరకు ఎంత కష్టపడ్డ కూడా ఫలితం శూన్యమని పెద్ద కొత్తపల్లి మండలం చిన్న కొత్తపల్లి గ్రామం చెందిన కాటేపాక నరసింహ తన ఆవేదనను వెలిబుచ్చారు, మారుతున్న కాలంలో ప్రతి గ్రామంలో సొంత ఇల్లు ఉన్నప్పటికీ కళాకారుడిగా కళారూపాలను ప్రదర్శిస్తూ తన జీవితాన్ని ప్రభుత్వాలకు ప్రజలకు దార పోసిన కాటేపాగ






నరసింహ ఇల్లు ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల మూలంగా నివాసం ఉంటున్న పూరి గుడిసె నీటిలో మునిగిపోయింది, దిక్కు లేక అభాగ్యుల కోసం ఎదురుచూస్తున్న దుస్థితి నెలకొన్నదని ఆయన తన ఆవేదన వ్యక్తం చేశారు, 1995 నుంచి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో గళం విప్పి తన గొంతు విప్పి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పాట పాడుతూ పనిచేసిన తన కుటుంబాన్ని ఈ ప్రభుత్వాలు ఎందుకు ఆదుకోలేకపోతున్నాయని ఆయన ప్రశ్నించారు, గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గత కళాకారులకు ఉద్యోగాలు కల్పించిన ప్రభుత్వం తనకు అన్యాయం చేసిందని తన పేరు ఉన్నప్పటికీ ఉద్యోగ లేకుండా అడ్డుకున్నారని కాటేపాగ నరసింహ ఆవేదన వ్యక్త చేశారు, చిన్న కొత్తపల్లి గ్రామంలో ప్రజా ప్రతినిధులు కాంట్రాక్టర్లు రాజకీయ నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఎస్సీ కాలనీలో నిర్మించిన సిసి రోడ్డు నిర్మాణం లో ఎత్తుకు తగ్గ నిర్మాణం చేయకుండా సిసి రోడ్ నిర్మాణం చేసి లక్షల రూపాయలను దుర్వినియోగం చేశారని అందువలనే తమ కుటుంబం వీధిపాలగుతుందని పూరి గుడిసెల్లో నివాసం ఉంటున్న తన ఇల్లు నీటిలో మునిగిపోయిందని ఇంట్లో ఉన్న సామాను సామాగ్రి భార్య పిల్లలు వీది న పడ్డారని ఆయన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, చిన్న కొత్తపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో అందరికి





సొంత నివాసాలు ఉన్నప్పటికీ గత 30 సంవత్సరాల నుంచి నమ్ముకున్న పూరి గుడిసెల్లో నివాసం ఉంటూ జీవనం కొనసాగిస్తున్నానని అయినా కూడా సంబంధిత మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని కాటేపాక నరసింహ ఆవేదన వ్యక్తం చేశారు, ఈ భారీ వర్షాల వల్ల తమ ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని ప్రజలను అప్రమత్తం చేయడం కంటే శాశ్వత పరిష్కారం చూపించాలని ఆయన డిమాండ్ చేశారు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇందిరమ్మ గృహ నిర్మాణాలు, చేస్తున్నామని చెప్పున్న ప్రభుత్వాలు ఒక కళాకారుడిగా సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రజలను చైతన్యం చేసిన తనను విస్మరిస్తున్నారని ఆయన తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు, ఇప్పటికైనా పెద్దకొత్తపల్లి మండలం చిన్న కొత్తపల్లి గ్రామానికి చెందిన కాటేపాగ నరసింహ కుటుంబాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి తగు న్యాయం చేయాలని ఆ గ్రామ ప్రజలు మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు,

## భారీ వర్షాలకు ప్రజల అప్రమత్తంగా ఉండాలి!!

### వనపర్తి టౌన్ ఎస్ఐ జయన్న పిలుపు!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వనపర్తి పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వనపర్తి టౌన్ ఎస్ఐ జయన్న పిలుపునిచ్చారు, శనివారం ఆయన గౌతమ్ న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ ఈ వర్షాల కారణంగా ప్రజలు శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో పూరి గుడిసెలలో నివసించకుండా ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన కోరారు, అంతేకాక వనపర్తి పట్టణంలో పాడుబడ్డ ఇండ్ల కింద తల దాచుకోవద్దని కరెంటు వైర్లు విద్యుత్ స్తంభాలు ప్రమాద భరితంగా కనిపిస్తున్న ఏ ఇతర ప్రాంతాల్లో ప్రజలు ఈ వర్షాలకు తల దాచుకోకుండా వెనుక ముందు ఆలోచించుకోవాలని ఆయన సూచించారు, ఈ వర్షాల కారణంగా పిడుగుపాటు వంటి దురదృష్టకరమైన సంఘటనలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఇండ్ల నుంచి బయటికి రాకుండా సాధ్యమైనంత వరకు భారీ వర్షాలు తగ్గేవరకు జాగ్రత్త వహించాలని అత్యవసరం ఉంటే తప్ప బయటకు రావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు, ఈ భారీ వర్షాల కారణంగా వనపర్తి పట్టణంలో మరియు పట్టణ ప్రాంత శివారులో ప్రజలను చైతన్యం చేస్తూ భారీ వర్షాలకు ప్రమాదాలను తెలుసుకోకుండా నివారించే దిశగా పోలీసులు కృషి చేస్తున్నారని ఆయన సందర్భంగా అన్నారు, ప్రజల శ్రేయస్ కోసం పోలీసులు నిరంతరం ప్రజా సమస్యల పట్ల దృష్టి కేంద్రీకరిస్తున్నామని ఇందులో భాగంగానే భారీ వర్షాల పట్ల కూడా పోలీసులు స్పందించడం జరుగుతుందని ఎవరైనా ఎక్కడైనా ఎలాంటి ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు,



గౌతమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక
ఆదివారం - 01 - సెప్టెంబర్- 2024

## సహకార ఆంజనేయ స్వామి ఆలయంలో పంచామృత అభిషేకము చంద్రము , మృత్యుంజయ హెూమము, ప్రత్యేక పూజలు నిర్వహించిన

### నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి
### శివంపేట్ మండల కాంగ్రెస్ నాయకులు



నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్):** శనివారం త్రయోదశి మాస శివరాత్రి సందర్భంగా శ్రీ శ్రీ సహకార ఆంజనేయ స్వామి ఆలయంలో పంచామృత అభిషేకము చంద్రము , మృత్యుంజయ హెూమము, ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ శాసనసభ్యులు మదన్ రెడ్డి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో నర్సాపూర్ పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, కౌన్సిలర్ నగేష్, శివంపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్, శివంపేట మాజీ ఎంపీటీసీ వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, నర్సాపూర్ మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ సూర్యం చౌహన్, మంతూరి రమేష్,కే గణేష్ గౌడ్ కాముని నాగేష్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## భారీ వర్షాల తో ముప్పు!!

### ప్రజలు తస్మాత్ జాగ్రత్త - నాగర్ కర్నూల్ డిఎస్పి పిలుపు




నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నాగర్ కర్నూల్ డిఎస్పి బురి శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ఈ వర్షాల కారణంగా ప్రజలు శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో పూరి గుడిసెలలో నివసించకుండా ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన కోరారు, అంతేకాక నాగర్ కర్నూల్ జిల్లాలోని పెద్దకొత్తపల్లి, కోడేరు, కొల్లాపూర్, బిజినపల్లి, తెలకపల్లి, తాడూర్, మండలాలతోపాటు కల్వకుర్తి అచ్చంపేట నియోజకవర్గంలో కూడా ప్రజలు జాగ్రత్త ఉండాలని ఆయన సూచించారు, పాడుబడ్డ ఇండ్ల కింద తల దాచుకోవద్దని కరెంటు వైర్లు విద్యుత్ స్తంభాలు కింద తల దాచుకోదని పిలుపునిచ్చారు, అంతేకాక జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో ప్రజలు ఈ వర్షాల పట్ల తగు జాగ్రత్త తీసుకోవాలని ఆయన కోరారు, ప్రతి విషయంలో వెనుక ముందు ఆలోచించుకోవాలని ఆయన సూచించారు, ఈ వర్షాల కారణంగా పిడుగుపాటు వంటి దురదృష్టకరమైన సంఘటనలు గతంలో జరిగిన నేపథ్యంలో ప్రజలు ఇండ్ల నుంచి బయటికి రాకుండా వ్యవసాయ పొలాలకు కూడా వెళ్లకుండా సాధ్యమైనంత వరకు భారీ వర్షాలు తగ్గేవరకు జాగ్రత్త వహించాలని అత్యవసరం ఉంటే తప్ప బయటకు రావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు, ఈ భారీ వర్షాల కారణంగా నాగర్ కర్నూల్ జిల్లా మరియు పట్టణ ప్రాంత శివారులో ప్రజలను చైతన్యం చేస్తూ భారీ వర్షాలకు ప్రమాదాలను నివారించే దిశగా పోలీసులు కృషి చేస్తున్నారని ఆయన సందర్భంగా అన్నారు, ప్రజల శ్రేయస్ కోసం పోలీసులు నిరంతరం ప్రజా సమస్యల పట్ల దృష్టి కేంద్రీకరిస్తున్నామని ఇందులో భాగంగానే భారీ వర్షాల పట్ల కూడా పోలీసులు స్పందించడం జరుగుతుందని ఎవరైనా ఎక్కడైనా ఎలాంటి ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాస్ యాదవ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు,

## నవీన్ గుప్త సహకారం తో స్కూల్ భవన మరమత్తు పనులని పరిశీలించిన

### మండల విద్యాధికారి భూచ్య నాయక్



నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్):** శివంపేట గ్రామములో మధ్యలో నిలిచిపోయిన ప్రభుత్వ పాఠశాలను విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా పులిమామిడి నవీన్ గుప్త తన స్వంత డబ్బులతో పూర్తి చేస్తున్న విషయం తెలుసుకున్న శివంపేట మండల విద్యాధికారి బుచ్య నాయక్ నవీన్ గుప్త తో కలసి పాఠశాలని సందర్శించి నవీన్ గుప్త చేస్తున్న సేవని కొనియాడటం జరిగింది . రాజకీయ నాయకులు తమ ఓట్ల కోసం ఎన్నో సేవలు చేస్తారు కానీ పిల్లల భవిష్యత్తు కోసం ఆలోచన చేసే నాయకుడు నవీన్ గుప్త అని అభినందించారు. ఈ కార్యక్రమం లో మండల ఎక్స్ కో ఆప్షన్ సభ్యులు దావూద్ , వంజరి నాగభూషణం , శివరామగౌడ్ , సోనూ , మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్ , మధు , తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల కారణంగా మండల పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### టేకులపల్ ఎస్సై పోగుల సురేష్




టేకులపల్లి**(గౌతమ్ న్యూస్):** టేకులపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సై పోగుల సురేష్ మాట్లాడుతూ టేకులపల్లి మండల పరిధిలోని ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేయడం జరిగింది ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకొనవలెను అని కొన్ని సూచనలు చేశారు. పాతబడ్డ ఇండ్లలో ఎవరైనా నివసిస్తున్నచో వారు కొద్ది రోజులు మీకు తెలిసిన వారి ఇంట్లో నివాసం ఉండగలరు, కరెంటు స్తంభాల దగ్గరకు మరియు కరెంటు పనిముట్ల దగ్గరకు పోరాదు, ఎక్కడైనా చెట్లు విరిగిపడిన మరియు స్తంభాలు విరిగిపడిన కరెంటు వైర్లు తెగిపడిన వెంటనే విద్యుత్ అధికారులకు గ్రామ అధికారులకు మరియు పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరు, ఎక్కడైనా అధిక వర్షాలకు చెరువుల నుండి వాగులు పొంగిపొర్లుతున్నచో వాటి పక్కన ఉన్న రోడ్లపైకి వెళ్ళరాదు, రోడ్డుపై వాహనాలలో వెళ్లేటప్పుడు చిన్నగా మరియు జాగ్రత్తగా వెళ్లగలరు, అనవసరంగా ఇంటి నుండి బయటికి రారాదు,వర్షం కురుస్తున్నప్పుడు చెట్ల కిందికి స్తంభాల కిందకి వెళ్ళరాదు వెళ్లి పిడుగుపాటుకు గురి కాకూడదు, వ్యవసాయం పొలాలకు కూడా వెళ్లకుండా సాధ్యమైనంత వరకు భారీ వర్షాలు తగ్గేవరకు జాగ్రత్త వహించాలని అత్యవసరం ఉంటే తప్ప బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు పైన ఉన్న సూచనలను పాటించాలని ఎలాంటి ప్రమాదం జరిగిన పోలీసులకు సమాచారం అందించాలని టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ ప్రజలకు సలహాలు సూచనలు చేయడం జరిగింది

# భారీ వర్షాలకు చెరువుకుంటలు గండ్లు!!

## పంట నష్టం రైతు నష్టం! రైతులపై ప్రభుత్వం కపట ప్రేమ!! విష జ్వరాలతో ప్రజల అవస్థలు!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల మూలంగా రాష్ట్రంలోనే చెరువు కుంటలు గండ్లు పడి తెగిపోతున్నాయి, ముందస్తు జాగ్రత్త లేకుండా సంబంధిత చిన్న నీటిపారుదల భారీ నీటిపారుదల శాఖ అధికార నిర్లక్ష్యం వల్ల



ప్రభుత్వం అసమర్థత వల్ల ముందస్తు జాగ్రత్తలు పాటించకపోవడమే ఎందుకు కారణం అని రైతులు ప్రజలు ఆరోపిస్తున్నారు, గత కొన్ని రోజుల నుంచి దంచి కొడుతున్న ఎండలు ఎండాకాలం తలపిస్తున్న సందర్భంలో వరుణ దేవుడు ఒకసారి ప్రజలపై ఉక్కు పాదం మోపుతూ తన ప్రతాపం చూపించారు, ప్రజలు వర్షాకాలంలో ఎన్నడు లేని విధంగా ఎండల బారిన తట్టుకోలేక ఉక్కుపోతకు గురైన సందర్భంగా ఈ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలో వానకాలం పంటలకు అనువైన వర్షంగా రైతులు తన ఆనందాలను సంతోషాలను వ్యక్తం చేస్తున్నారు, వర్షం పై ఆధారపడి పంటలు వేసుకున్న వానాకాలం సీజన్ రైతులకు ఈ వర్షాలు ఎంత ఊరట ఇస్తున్నాయి, తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ఈ భారీ వర్షాలు వ్యవసాయం పైన తీవ్ర ప్రభావం చూపనగాక పంటలు నష్టపోయే ప్రమాదం ఉందని రైతుల ఆందోళన చేస్తున్నారు, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు స్వయంగా ప్రభుత్వమే పంట ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పినప్పటికీ



ఇప్పటివరకు ఆచరణలో అమలు చేయలేదు, అతివృష్టి అనావృష్టి వల్ల రైతులు నష్టపోతే జరిగే నష్టపరిహారాన్ని ప్రభుత్వం చెల్లించలేకపోతుందని కేవలం రైతు బీమా , పంట ఇన్సూరెన్స్ ప్రభుత్వమే స్వయంగా రైతుల పక్షాన చెల్లిస్తుందని చెప్పడం తప్ప అమలు చేయడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు, నాగర్ కర్నూల్ వనపర్తి, గద్వాల ,నారాయణపేట, మహబూబ్నగర్ జిల్లాలో రైతులు ఈ వర్షాల వల్ల తీవ్ర నష్టాలు గురవుతున్నట్టు రైతులు పేర్కొన్నారు, ఇప్పటివరకు రైతుకు పెట్టుబడి సహాయం అందించని ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద నిధులు విడుదల చేయకపోవడమే కాక 2 లక్షల రూపాయల రుణమాఫీ కూడా అమలు చేయకపోవడం ఈ ప్రభుత్వం అసమర్థతకు నిదర్శనమని రైతులు ఆరోపిస్తున్నారు, వర్షాలు లేకపోతే ఒక బాధ వర్షాలు వస్తే మరొక బాధ ప్రభుత్వం ఎందుకు తగ్గ ఏర్పాట్లు ముందుగానే చేపట్టకపోవడం వల్లనే రైతులు నష్టాల బాటలో అప్పుల బాటలో కుప్పకూలిపోతున్నారని విమర్శలు వస్తున్నాయి, గత ప్రభుత్వాల అసమర్థత ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యం వైఖరి రైతులకు శాపంగా మారిందని పలువురు అంటున్నారు, వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం రైతుల సంక్షేమం గురించి సమస్యల గురించి నిమ్మకు నెరవేత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శలు వస్తున్నాయి, ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల పక్షాన తప్పుడు లెక్కలు తప్పుడు మాటలు మానుకొని రైతులకు ఇవ్వాల్సిన ఇన్పుట్ సబ్సిడీ, పంటల భీమా పథకం రైతు భరోసా పథకం, 2 లక్షల రూపాయల పంట రుణమాఫీని వెంటనే చేపట్టి రైతులకు చేదోడు వాదోడుగా ఉండాలని లేని పక్షంలో రాబోయే



రోజుల్లో రైతు వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న ప్రభుత్వానికి చుక్కలు చూపించక తప్పదని తెలంగాణ రాష్ట్ర రైతాంగం హెచ్చరిస్తుంది,

## హైడ్రా పరిధిని భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం అంతటికి విస్తరించేలా జీవో విడుదల చేయాలి

### విశ్వశ్రీ లాచాంబర్స్ చైర్ పర్సన్, హైకోర్టు సీనియర్ న్యాయవాది పెద్దగోని జిన్నారం శివకుమార్ గౌడ్



నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి మనసు నుండి ఉద్భవించినదే హైడ్రా డిపార్ట్మెంట్ జీవో ఎంఎస్ నెంబర్ 99, 2019లో విడుదల చేసిన జీవో ఆధారంగా హైదరాబాద్ చుట్టుప్రక్కల గల చెరువులు నాళాలు ప్రభుత్వ భూముల పరిరక్షణ ఈ జీవో యొక్క ఉద్దేశం. దీనికి అనుగుణంగా ఒక సీనియర్ పోలీస్ ఆఫీసర్ లో ఉన్న రంగనాథ్ గారిని హైడ్రా కమిషనర్ గా నియమించి సంపూర్ణ బాధితులు ఇచ్చి ప్రకృతి ప్రసాదించిన వనరులను కాపాడడానికి ముఖ్యమంత్రి భగవద్గీతను స్ఫూర్తిగా తీసుకుని ఎలాంటి వారైనా ఎంతటి వారైనా ప్రకృతి వనరులను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేసిన వారిపై చర్యలతో పాటు అలాంటి అక్రమ నిర్మాణాలు తొలగిస్తామని ప్రకటించిన విషయం మనకు అందరికి తెలుసు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఎంతో అనుభవం ఉన్న ఒక సీనియర్ పోలీస్ ఆఫీసర్ రాష్ట్రంలోని వివిధ పట్టణాల్లో జిల్లాల్లో డిఎస్పీగా ఎస్పీగా కమిషనర్ గా గ్రేహౌండ్స్ ఐజిగా ఇలా ఎన్నో పదవులు చేపట్టి ఎంతో అనుభవం ఉన్న ఒక ఐజీ ర్యాంక్ పోలీస్ అధికారి ఇలాంటి ప్రకృతి వనరుల ఆక్రమణ విషయంలో చట్టాల పైన మంచి అవగాహన ఉన్న ఆఫీసర్ రంగనాథ్ ఇలాంటి పోలీస్ ఆఫీసర్ ను అతికి క్లి ష్టమైన సమస్యను ఎదుర్కొనడానికి నియమించడం ఎంతో హర్షిం చదగిన విషయ ఈ జీవోఎంఎస్ నెంబర్ 99, 2019లో అప్పటి ప్రభుత్వం విడుదల చేసింది. ఆనాటి నుండి నేటి వరకు అన్యాక్రాంతమైన ఆక్రమణకు గురైన ప్రభుత్వ ఆస్తులు అనగా ప్రకృతి ప్రసాదించిన వనరులు ప్రజల ఆస్తులను పరిరక్షించడం ఈ జీవో యొక్క ఉద్దేశం. ఈ జీవో కన్నా ముందు జరిగిన ఆక్రమణలు హైడ్రా పరిధిలోనికి రావు. ఈ హైడ్రా పరిధిని భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం అంతటికి విస్త రింపజేయాలి జీవో ఎంఎస్ 99, 2019లో సవరణలు చేసి రాష్ట్రంలోని వివిధ గ్రామాల్లో ప్రకృతి వనరులు, చెరువులు కాలువలు, రోడ్లు, ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఆక్రమణలను అన్నిటినీ తొలగించాలి, గత కొన్ని ఏళ్లుగా గ్రామాల్లో చెరువు చుట్టూ గల ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ పరిధిలో ఆక్రమణల వల్ల చెరువులోనికి వచ్చే నీటి వనరులు అడ్డుకొనబడి చెరువులు కుదించుకు పోయాయి. ప్రకృతి వనరులు పంచభూతాల్లో ఒక భాగం. పంచభూతాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ హైడ్రా పరిధిని రాష్ట్రమంతటికి విస్తరించేలా జీవో విడుదల చేయాలి. హైకోర్టులు సుప్రీంకోర్టులు ఎన్నో తీర్పుల లో చట్ట వ్యతిరేక ఆక్రమణలు అనుమతించడానికి వీల్లేదు అని కరాకండిగా చెప్పాయి. ఈ మధ్యన గౌరవనీయులు జస్టిస్ కె లక్ష్మణ్ ఒక కేసులో తీర్పు చెబుతూ పాటించాల్సిన ప్రాథమిక సూత్రాలను తెలియజేశారు చట్ట వ్యతిరేక ఆక్రమణలను చట్టరీత్యా తొలగించే అధికారం ప్రభుత్వానికి ఉంది అని తీర్పు ఇచ్చారు. మీకందరికీ తెలుసు కొన్ని సంవత్సరాల క్రితం ప్రసాద్ చార్టబుల్ ట్రస్ట్ ద్వారా మన శివంపేట మండల పరిధిలోని చెరువులు ఆక్రమణకు గురి అవుతున్న విషయాన్ని నేను అధికారుల దృష్టికి రాతపూర్వకంగా సమర్పించడం జరిగింది. కానీ ఎలాంటి చర్యలు చేపట్టలేదు. భవిష్యత్తులో మనము ప్రకృతి మాతను, భూమాతను విస్మరిస్తే భవిష్యత్తులో మన తర్వాతి తరం వారు ప్రకృతి విపత్తును ఎదుర్కోవాల్సి వస్తుంది. దీనికి ఈ మధ్యన కేరళలో సంభవించిన ప్రకృతి విలయం ఒక ఉదాహరణ మనం ప్రకృతి వనరులను కలుషితం చేస్తున్నాం మనుషులు పశువులు కలుషిత మైన నీరుతో కలుషితమైన గాలితో ఎన్నో వ్యాధులను ఎదుర్కొంటున్న మనం పట్టించుకోవడం లేదు ఇప్పటికైనా ప్రతి ఒక్కరు పంచభూతాలను భూమాత, నీరు, గాలి అగ్ని, ఆకాశము, వృక్షాలు, గోమాత, మొదలైన వాటిని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి మరోసారి విన్నవిస్తూ ఈ హైడ్రా పరిధిని రాష్ట్రమంతటికి విస్తరింప చేయాలని మరియు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ పరిధిలో కూడా హైడ్రా పొల్యూషన్ కంట్రోల్ డిపార్ట్మెంటును నెలకొల్పి ప్రకృతి వనరులు కలుషితం కాకుండా చూడాలని మా విశ్వ శ్రీ లాచాంబర్స్ తరపున కోరుతున్నాము.

## వనపర్తి సబ్ రిజిస్టర్ దస్తావేజు లేఖర్ల నూతన కార్యవర్గం



### దస్తావేజ్ లేఖర్ల అధ్యక్షులు కాటమోని కృష్ణ గౌడ్

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్):** వనపర్తి జిల్లా సబ్ రిజిస్టర్ లేఖర్ల నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ ఎన్నికలకు తెలంగాణ రాష్ట్ర దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు షేక్ జాంగిర్ పర్యవేక్షణలో ఎన్నికల నిర్వహించారు, వనపర్తి దస్తావేజు లేఖర్ల నూతన అధ్యక్షునిగా కాటమొని కృష్ణ గౌడ్ ఎన్నికయ్యారు, ప్రధాన కార్యదర్శిగా పివి శివకుమార్, గౌరవ అధ్యక్షులుగా పిఎం జియావుల్ల, గౌరవ సలహాదారులు ఎస్



శ్రీనివాసమూర్తి, కోశాధికారిగా బత్తిని మధుసూదన్, కార్యదర్శులుగా అమర్నాథ్ రెడ్డి, సురేష్, జయ రాములు, కే మహేందర్ గౌడ్, మణి వర్ధన్ రెడ్డి, వందే కోటి మహేష్, సందీప్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడమే కాక మరికొంతమంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు, ఎన్నికలు సజావుగా ప్రశాంతంగా ఏకగ్రీవంగా జరిగాయి, నూతన అధ్యక్షుడు కాటమోని కృష్ణ గౌడ్ మాట్లాడుతూ తమపై నమ్మకం పెట్టుకొని బాధ్యతలు అప్పజెప్పిన వనపర్తి సబ్బు రిజిస్టర్ దస్తావేజు లేఖర్ల సమస్యలను పరిష్కరిస్తానని ఎల్లప్పుడూ వాళ్లకు అందుబాటులో ఉంటూ కష్టం వచ్చిన నష్టం వచ్చిన తాను శక్తి వంచన లేకున్నా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు, నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి కృషిచేసిన దస్తావేద లేఖర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు,

## న్యాయపరమైన చిక్కుల్లో రామ్దేవ్ బాబా




హైదరాబాద్: రామ్దేవ్ బాబా నేతృత్వంలోని ప్రముఖ ఆయుర్వేద సంస్థ పతంజలి మరోసారి న్యాయపరమైన చిక్కుల్లో పడింది. శాకాహారంగా విక్రయించబడుతున్న ఆ కంపెనీకి చెందిన దంత సంరక్షణ ఉత్పత్తి అయిన 'దివ్య మంజన్'లో మాంసాహార పదార్థాలు ఉన్నాయని ఆరోపిస్తూ న్యాయవాది యతిన్ శర్మ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేశారు. అధికారిక వెబ్?సైట్?లో గ్రీన్? డాట్తో సంస్థ తన ఉత్పత్తిని విక్రయిస్తోందని, ఇది శాకాహారి అని సూచిస్తుందని తెలిపారు. అయితే, లోపల ఉన్న ఇన్గ్రీడియెంట్స్ చూస్తే ఇది విరుద్ధంగా ఉందంటూ పేర్కొన్నారు. ఆ ప్రొడక్ట్లో సముద్రఫెన్ అనే చేపలకు సంబంధించిన మూలాలను వాడినట్టు ఇటీవలే జరిపిన పరిశోధనల్లో వెల్లడైందని తన పిటిషన్లో వివరించారు. అలాంనించారుటప్పుడు 'దివ్య మంజన్'ను శాకాహార ఉత్పత్తిగా ఎలా బ్రాండింగ్ చేస్తారని సదరు పిటిషనర్ ప్రశ్.మతవిశ్వాసాల వల్ల తాను, తన కుటుంబ సభ్యులు శాకాహారం మాత్రమే తింటామని.. 'దివ్య మంజన్'లో చేప మూలాలు ఉన్నాయని తెలిసి చాలా కలత చెందామని పిటిషన్లో ప్రస్తావించారు. ఈ పిటిషన్ను విచారణకు స్వీకరించిన ఢిల్లీ హైకోర్టు స్పందన తెలియజేయాలంటూ కేంద్ర ప్రభుత్వం, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ)కు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను నవంబర్ 28కి వాయిదా వేసింది.

## వాష్రూములో రహస్య కెమెరాలు

– ఏపీలోని గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల- బాలికల వసతి గృహంలో కలకలం



అమరావతి : కృష్ణా జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఇంజనీరింగ్ కళాశాల బాలికల వసతి గృహం వాష్రూమ్లో రహస్య కెమెరాలు పెట్టి వీడియోలు తీస్తున్నారని విద్యార్థినులు అర్ధరాత్రి సమయంలో ఆందోళనకు దిగడంతో విషయం వెలుగులోకి వచ్చింది. మహిళా కమిషన్ సుమోటోగా కేసు తీసుకుంది. విద్యార్థి సంఘాలు ఉద్యమించాయి. జాతీయ మానవ హక్కుల కమిషన్ దృష్టికి ఈ ఘటనను తీసుకెళతామని విద్యార్థులు తెలిపారు. పోలీసులు మాత్రం రహస్య కెమెరాలు ఏవీ దొరకలేదని చెప్తున్నారు. గుడివాడ మండలం గుడ్లవల్లేరులోని శేషాద్రిరావు ఇంజనీరింగ్ కళాశాల బాలికల వసతి గృహం వాష్రూమ్లో హిడెన్ కెమెరాలు అమర్చినట్లు. ఓ విద్యార్థిని సాయంతో బిటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థి విజరు ఈ దారుణానికి ఒడిగట్టినట్లు విద్యార్థులు చెబుతున్నారు. దీనిపై వారం రోజుల క్రితమే కళాశాల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా సాక్ష్యాలు కావాలంటూ చర్యలు తీసుకోకపోవడంతో గురువారం అర్ధరాత్రి నుండి శుక్రవారం తెల్లవారుజాము మూడు గంటల వరకూ సెల్ఫోన్ టార్చ్ లైట్లు వేస్తూ వసతి గృహం వద్దే నిరసనకు దిగారు. వర్షంలోనూ ఆందోళన కొనసాగిం చారు. 'ఉరు వాంట్ జస్టిస్' అంటూ నినాదాలు చేశారు. ఈ ఘటనకు కారణమైన విజరుపై విద్యార్థులు దాడికి యత్నించారు. ఈ నేపథ్యంలో విద్యార్థినులు మాట్లాడు తూ, 'వాష్రూమ్లో కెమెరాలు అమర్చి వీడియోలు తీశారు. ఆ వీడియోలను అమ్ముకుంటున్నారు' అని వాపోయారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విజరును విచారించి కేసు నమోదు చేసి అతడి ల్యాప్టాప్, సెల్ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఆందో ళన చేస్తున్న విద్యార్థులను అదుపు చేశారు. బాలికల వసతి గృహంలో హిడెన్ కెమెరా గుర్తించార ంటూ 'ఎక్స్' వేదికగా కొందరు విద్యార్థులు పోస్టులు పెట్టారు. విద్యార్థినులకు సంబంధించి దాదాపు 300 వీడియోలు ఉన్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో సెప్టెంబర్ మూడో తేదీ వరకూ కళాశాలకు యాజమాన్యం సెలవు ప్రకటించింది.

విద్యార్థి సంఘాల ఆందోళన

గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు మద్దతుగా శుక్రవారం ఎస్ఎఫ్ఐ తదితర విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. వసతి గృహంలోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సమయంలో పోలీసులు, విద్యార్థి సంఘాల నేతలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది.

## పరిమితికి మించి రాష్ట్రాలు రుణాలు తీసుకోవచ్చా..లేదా ?


– ఐదుగురు సభ్యులతో రాజ్యాంగ

– ధర్మాసనం ఏర్పాటుకు సుప్రీంలో కేరళ విజ్ఞప్తి



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం విధించిన పరిమితికి మించి రుణాలను తీసుకోవడానికి రాష్ట్రానికి హక్కు వుందా లేదా అని పరిశీలించేందుకు రాజ్యాంగ ధర్మాసనాన్ని ఏర్పాటు చేయాలంటూ కేరళ ప్రభుత్వం శుక్రవారం సుప్రీం కోర్టును కోరింది. ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ ఎదుట కేరళ తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ ఈ ప్రస్తావన చేశారు. కేరళ ప్రభుత్వం తొలుత దాఖలు చేసిన దావా ప్రాతిపదికన ఈ ఏడాది ఏప్రిల్లో జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కె.వి.విశ్వనాథ్లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ రాజ్యాంగ బెంచ్ ఏర్పాటు గురించి ప్రస్తావించింది. దాన్ని పరిశీలించేందుకు ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ అంగీకరించారు. అయితే ఈ ప్రస్తావనతో కొన్ని ప్రాథమిక ప్రశ్నలు తలెత్తాయి. ఆర్థిక వికేంద్రీకరణ అనేది భారత సమాఖ్యవాదంలో ఒక అంశమా, రాష్ట్రాలపై నికర రుణ పరిమితులను విధిస్తూ కేంద్రం నియంత్రణలు తీసుకువచ్చినట్లైతే అది సమాఖ్యవాదం సూత్రాలను ఉల్లంఘిస్తుందా అనే ప్రశ్నలను ఈ ప్రస్తావన లేవనెత్తింది. కేంద్రం ప్రవేశపెట్టిన ఈ ఆర్థిక ఆంక్షలు ఇతర రాష్ట్రాలతో పోలిస్తే కేరళ పట్ల భిన్న వైఖరిని ప్రదర్శిస్తున్నాయా లేదా అనేది కూడా పరిశీలించాల్సిందిగా కోర్టు రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించింది. కేంద్రం విధించిన రుణ ఆంక్షలు, ఆర్బిఐ నిర్వహించే పాత్ర, విధులతో ఘర్షణపడుతున్నాయా లేదా అనే అంశాన్ని కూడా పరిశీలించాలని ద్విసభ్య ధర్మాసనం రాజ్యాంగ బెంచ్ను కోరింది. తమ రుణ పరిమితులను కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా నియంత్రిస్తోందంటూ కేరళ ప్రభుత్వం దాఖలు చేసిన కేసుపై ఈ వాదనలు సాగుతున్నాయి. ఈ ఆంక్షల వల్ల రాష్ట్రం ఆర్థిక అత్యవసర పరిస్థితులను ఎదుర్కొంటోందని కేరళ సర్కార్ చెబుతోంది. వేతనాలు చెల్లించలేకపోతున్నామని, పెన్షన్లు ఇవ్వలేకపోతున్నామని, ఇతర ముఖ్య అవసరాలు కూడా తీర్చుకోలేకపోతున్నామని తెలిపింది.

## భారీ వర్షం.. విద్యా సంస్థలకు సెలవులపై సీఎస్ కీలక ఆదేశం



హైదరాబాద్: వర్షాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎస్ శాంతి కుమారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అప్తమత్తంగా ఉండాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. వర్షాలు ఎక్కువగా కురిసే జిల్లాల అధికారులు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రతీ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని చెప్పారు. విద్యా సంస్థలకు సెలవుల అంశంలో పరిస్థితిని బట్టి ఆయా జిల్లా కలెక్టర్లే నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు సీఎస్ శాంతి కుమారి. డ్యాములు, చెరువులు, కుంటల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల వద్ద వరద ఉద్రితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. జిల్లాలలో పరిస్థితిని ఎప్పటికప్పుడు హైదరాబాద్ హెడ్ క్వార్టర్ కి అప్డేట్ చేయాలని సూచించారు. మరో వైపు తెలంగాణకు రెడ్ అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. రెండు రోజులపాటు ఈ రెడ్ అలర్ట్ ఉంటుందని స్పష్టం చేసింది.

# వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులా..?

– అధికారాలపై డీఎంకే ప్రశ్నలు..

– జేపీసీ రెండో సమావేశంలో ఏం జరిగింది?



న్యూఢిల్లీ : వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులను చేర్చడంపై డీఎంకే సహా పలు పార్టీలు అభ్యంతరం తెలిపాయి. అలాగే జిల్లా మేజిస్ట్రేట్లకు ఇస్తున్న అధికారాలపై కూడా ప్రతిపక్షాలు ప్రశ్నలు సంధించాయి. వివాదాలపై జిల్లా మేజిస్ట్రేట్లు ఎలా నిర్ణయం తీసుకుంటారని ప్రతిపక్ష ఎంపీలు నిలదీశారు. ఇది 'ప్రయోజనాల సంఘర్షణ'కు దారి తీస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. వక్ఫ్ బిల్లు సవరణ కోసం ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) రెండో సమావేశం శుక్రవారం బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ అధ్యక్షతన దాదాపు 8 గంటలపాటు కొనసాగింది. ఈ సందర్భం గా ముంబయికి చెందిన ఆల్ ఇండియా సున్నీ జమియతుల్ ఉలమా, ఢిల్లీకి చెందిన ఇండియన్ ముస్లింస్ ఫర్ సివిల్ రైట్స్ (ఐఎంసీఆర్), ఉత్తరప్రదేశ్ సున్నీ వక్ఫ్ బోర్డు, రాజస్థాన్ బోర్డ్ ఆఫ్ ముస్లిం వక్ఫ్ బోర్డు సభ్యులు తమ అభిప్రాయాలు వినిపించారు. వక్ఫ్ ఆస్తులపై సర్వే చేసి నిర్ణయాలు తీసుకునే తుది అధికారంతో పాటు జిల్లా కలెక్టర్లకు అనేక అధికారాలు ఇస్తున్నారని సంబంధిత వర్గాలు సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశాయి. ఇది మాత్రమే కాదు, ప్రతి పాదిత సవరణ ఉద్దేశంపై కూడా వాటాదారులు ప్రశ్నలు లేవనెత్తారు. ముస్లిం సంస్థలు చేపట్టిన ఆందోళనలకు ప్రతిపక్షాలు కూడా మద్దతు తెలిపాయి.

విపక్షాలు, బీజేపీ ఎంపీల మధ్య వాడీవేడి చర్చ

పీటీఐ సమాచారం ప్రకారం, ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యుడు సంజరు సింగ్పై బీజేపీ ఎంపీ దిలీప్ సైకియా చేసిన వ్యాఖ్యలతో విపక్షాలు, బీజేపీ ఎంపీల మధ్య తీవ్ర చర్చకు దారితీశాయి. పౌరహక్కుల కోసం భారతీయ ముస్లింలు, రాజస్థాన్ బోర్డ్ ఆఫ్ ముస్లిం వక్ఫ్ తరపున న్యాయవాది హాజరుకావడంపై అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఈ సమయంలో గందరగోళం నెలకొంది.

విపక్ష సభ్యుల వాకౌట్

మహ్మద్ జావేద్ , ఇమ్రాన్ మసూద్ (కాంగ్రెస్ నాయకులు),అరవింద్ సావంత్(శివసేన-యూ బీటీ), సంజరు సింగ్ (ఆప్), అసదుద్దీన్ ఒవైసీ (ఎఐ ఎంఐఎం,)సహా రెండు వేర్వేరు ప్రకటనల సమయం లో న్యాయవాది హాజరుకావాలనే అంశంపై ప్రతిపక్ష సభ్యులు కొద్దిసేపు వాకౌట్ చేశారు. ఎ రాజా, ఎం మహమ్మద్ అబ్దుల్లా (డీఎంకే) ,మొహిబుల్లా (ఎస్పీ) ఉన్నారు.

విపక్ష సభ్యుల ఆందోళన

వక్ఫ్ చట్టంలో వక్ఫ్ ద్వారా యూజర్ ప్రొవిజ నింగ్ తొలగించడంపై ప్రతిపక్ష సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్లో యూజర్ ప్రొవిజన్ ప్రకారం వక్ఫ్ నోటిఫై చేసిన లక్షకు పైగా ఆస్తుల యాజమాన్యం అస్థిరంగా మారుతుందని ప్రతిపక్ష సభ్యులు వాదించారు. 'యూజర్ బై వక్ఫ్' అనే సాక్ష్యా ధార నియమాన్ని చట్టబద్ధంగా గుర్తించడం ద్వారా, నిరంతరం వక్ఫుగా ఉపయోగించబడుతున్న చారిత్రక ప్రదేశాలు రక్షించబడతాయని కూడా వివరించారు.

సరైన రక్షణ లేనట్లయితే, అలాంటి మతపరమైన ప్రదేశాలు చివరికి కోర్టులకెక్కుతున్నా యని సభ్యులు తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ సభ్యులు మేధా కులకర్ణి, అసదుద్దీన్ ఒవైసీల మధ్య వాగ్వాదం కూసీ తొలిడా జరిగింది. జేపీసీ తదుపరి సమావేశం సెప్టెంబర్ 5, 6 తేదీల్లో జరగనుండగా, జేపీ సమావేశం ఆగస్టు 22న జరిగింది.

వక్ఫ్ సవరణ బిల్లును ఎప్పుడు ప్రవేశపెట్టారు?

వక్ఫ్ (సవరణ) బిల్లును ఆగస్టు 8న లోక్సభలో ప్రవేశపెట్టారు. చర్చ తర్వాత, ఇది పార్లమెంటు ఉమ్మ డి కమిటీకి పంపబడింది. దీనిలో ప్రభుత్వం ప్రతి పాదిత చట్టం మసీదుల పనితీరులో జోక్యం చేసు కునే ఉద్దేశం లేదని, ప్రతిపక్షాలు ముస్లింలే లక్ష్యంగా చేసుకుని రాజ్యాంగంపై దాడిగా పేర్కొన్నాయి.

# జీడీపీ మందగమనమే

– జూన్ త్రైమాసికంలో 6.7 శాతమే

– 15 నెలల కనిష్టానికి పతనం

– వ్యవసాయం డీలా : ఎన్ఎస్ఓ



న్యూఢిల్లీ : భారత ఆర్థిక వ్యవస్థ మందగించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) ఏప్రిల్ నుంచి జూన్తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) వృద్ధి 6.7 శాతానికి పడిపోయింది. దీంతో 15 నెలల కనిష్టానికి క్షీణించిందని శుక్రవారం స్వయంగా కేంద్ర ప్రభుత్వ గణంకాల మంత్రిత్వ శాఖనే వెల్లడించింది. 2022-23 ఇదే త్రైమాసికంలో 8.2 శాతం వృద్ధి చోటు చేసుకుంది. ఇంతక్రితం 2023 మార్చి త్రైమాసికంలో అత్యల్పంగా 6.2 శాతం వృద్ధి చోటు చేసుకుంది. ఆ తర్వాత ఎక్కువగా పడిపోవడం ఇదే తొలిసారి. ఆర్బిఐ అంచనాలకు మించి జీడీపీ పతనం కావడం ఆర్థిక వ్యవస్థ పట్ల ఆందోళన కలిగిస్తోంది.జూన్ త్రైమాసికంలో భారత జీడీపీ 7.1 శాతం పెరగొచ్చని ఇటీవలే ఆర్బిఐ అంచనా వేసింది. 2024-25లో స్థూలంగా 7.2 శాతంగా ఉండొచ్చని తెలిపింది. దీనికి భిన్నంగా కేంద్ర గణంకాల మంత్రిత్వ శాఖకు చెందిన నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీసు (ఎన్ఎస్ఓ) ఫలితాలను వెల్లడించడం విశేషం. ఒక ఏడాదిలో దేశంలో ఉత్పత్తి అయిన సరకులు, సేవల మొత్తం విలువను జీడీపీగా పేర్కొంటారు. ఇది ఆర్థిక వ్యవస్థ పనితీరును తెలుపుతోంది. జీడీపీ పడిపోతుందంటే దేశంలో ఆర్థిక కార్యకలాపాలు సన్నగిల్లుతున్నాయని అర్థం. ఎన్ఎస్ఓ గణంకాల ప్రకారం.. గడిచిన క్యూ1లో వ్యవసాయ రంగం వృద్ధి ఏకంగా 2 శాతానికి పడిపోవడం చాలా ఆందోళకర అంశం. ఈ రంగం 2023-24 ఇదే త్రైమాసికంలో 3.7 శాతం వృద్ధిని కనబర్చింది. ఇదే సమయంలో ఆర్థిక సేవలు, రియల్ ఎస్టేట్, ప్రొఫెషనరల్ సర్వీసెస్ రంగాలు 12.6 శాతం వృద్ధిని కనబర్చగా.. గడిచిన క్యూ1లో 7.1 శాతానికి మందగించాయి. తయారీ రంగంలో మాత్రం 7 శాతం పెరుగుదల ఉంది. విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా, ఇతర యుటిలిటీ సర్వీసెస్ రంగాలు 10.4 శాతం పెరిగాయి. ఈ రంగాలు గతేడాది ఇదే జూన్ త్రైమాసికంలో 3.2 శాతం మాత్రమే వృద్ధిని కలిగి ఉన్నాయి. వాణిజ్యం, హోటళ్లు, రవాణా, కమ్యూనికేషన్స్ అండ్ సర్వీసెస్ విభాగాల వృద్ధి ఏకంగా 5.7 శాతానికి మందగించింది. ఈ రంగం గతేడాది ఏకంగా 9.7 శాతం వృద్ధిని నమోదు చేసింది.

కీలక రంగాల పడక

దేశ ఆర్థిక వ్యవస్థలో అత్యంత ముఖ్యమైన ఎనిమిది కీలక రంగాలు డిమాండ్ లేక పడకేశాయి. ప్రస్తుత ఏడాది జులైలో కీలక రంగాల వృద్ధి 6.1 శాతానికి పరిమితమయ్యింది. 2023 ఇదే మాసంలో బొగ్గు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, స్టీల్, సిమెంట్, విద్యుత్ లాంటి ఎనిమిది కీలక రంగాలు 8.5 శాతం వృద్ధిని నమోదు చేశాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జులై కాలంలో ఈ రంగాలు 6.1 శాతం మాత్రమే పెరిగాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో 6.6 శాతం వృద్ధిని కనబర్చాయి. మొత్తం పారిశ్రామిక ఉత్పత్తి సూచీలో ఈ రంగాలు ఏకంగా 40.27 శాతం వాటాను కలిగి ఉన్నాయి. ఇంతటి ప్రాధాన్యత గల రంగాల వృద్ధి పడిపోవడం ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపనుంది.

# మందులపై కానరాని బ్రెయిలీ లిపి

– దృష్టి లోప బాధితుల ఇబ్బందులు చికిత్సలో సమస్యలు ఇతరులపై ఆధారపడాల్సిన పరిస్థితి




న్యూఢిల్లీ :2011లో సేకరించిన జనగణన ప్రకారం దేశంలో 2.28 కోట్ల మంది వివిధ వైకల్యాలతో బాధపడుతున్నారు. వీరిలో 77 లక్షల మందికి దృష్టి లోపం ఉంది. వీరికి అవసరమైన మందుల ఉత్పత్తిలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల భాగస్వామ్యం తగ్గిపోతోంది. ముఖ్యంగా మందులపై బ్రెయిలీ లిపితో కూడిన అక్షరాలు లేకపోవడంతో దృష్టి లోపం కలిగిన వారు వైద్య సాయం కోసం ఇతరులపై ఆధారపడాల్సి వస్తోంది. అంధులు, దృష్టి లోపం కలిగిన వారు బ్రెయిలీ లిపి సాయంతో చదవగలుగుతారు. మందుల ప్యాకేజీలపై ఆ లిపిని ముద్రించకపోవడంతో సరైన వైద్య చికిత్స పొందడం వారికి సవాలుగా మారింది. దేశంలోని ఔషధ ఉత్పత్తి సంస్థలు ఇప్పటికీ మందులపై బ్రెయిలీ లిపిని ముద్రించడం లేదు. ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ బిఆర్. అలమేలు కనీసం 40 శాతం దృష్టి లోపంతో ఇబ్బంది పడుతున్నారు. మందులు కొనుగోలు చేయడం, వాటిని వాడడం తనకు చాలా సమస్యగా ఉన్నదని ఆమె వాపోయారు. మందులు కొనుగోలు చేసేటప్పుడు ఆమె దుకాణం యజమాని చెప్పిన సమాచారం పైనే ఆధారపడాల్సి వస్తోంది. మందుల ప్యాకేజీపై బ్రెయిలీ లిపి లేకపోవడమే దీనికి కారణం.

ప్రత్యామ్నాయం లేదు

ప్రభుత్వ ఉద్యోగి అయిన ధీరూ రాజోసర 2008లో పూర్తిగా కంటి చూపు కోల్పోయారు. ఇతర విషయాలలో చురుకుగానే ఉంటున్నప్పటికీ తన మందుల కోసం ఆయన ఇతరులపై ఆధారపడాల్సి వస్తోంది. అమెరికా, యూరప్లో మందులపై బ్రెయిలీ లిపి ఉంటుందని, ఇక్కడ అది లేదని ఆయన వాపోయారు. బ్రెయిలీ ప్యాకేజింగ్పై ఔషధ కంపెనీలు పెద్దగా దృష్టి సారించడం లేదని ఫిర్యాదు చేశారు. అత్యవసర సందర్భాలలో సాయం చేసేందుకు పక్కన ఎవరూ ఉండరు. అలాంటప్పుడు సమస్యలు మరీ ఎక్కువగా ఉంటాయి.కోవిడ్ సమయంలో విధించిన లాక్డౌన్ కారణంగా చాలా ఇబ్బందులు పడ్డామని అలమేలు గుర్తు చేసుకున్నారు. మందులపై బ్రెయిలీ ప్యాకేజింగ్ అవసరమని అంటూ దృష్టి దోషంతో బాధపడే వారిలో అనేక మంది ఒంటరిగానే ఉంటారని, సమయానికి మందులు ఇస్తూ సాయం చేసే వారు ఎవరూ ఉండరని ఆవేదనతో చెప్పారు. ఎవరికైనా ఫోన్ చేద్దామని అనుకున్నా అది కూడా కష్టంగానే ఉంటుందని అన్నారు. బ్రెయిలీ లిపికి ప్రత్యామ్నాయమే లేదని ఆమె స్పష్టం చేశారు.

ఎగుమతులకే పరిమితం

కొన్ని కంపెనీలు విదేశాలకు మందులు ఎగుమతి చేసేటప్పుడు ప్యాకేజీలపై విధిగా బ్రెయిలీ లిపిని ముద్రిస్తున్నాయి. ఉదాహరణకు యామిర్ ప్యాకేజింగ్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీ మందులను ప్యాక్ చేస్తుంది. యూరప్లో మందులపై తప్పనిసరిగా బ్రెయిలీ లిపిని ముద్రించాలి కాబట్టి అక్కడికి పంపే మందులపై ఆ లిపిని ముద్రిస్తుంది. కానీ మన దేశంలో అలాంటి నిబంధనలేవీ లేవు. ముందుగా బ్రెయిలీ ముద్రణాలయాలను నెలకొల్పి, ఆ తర్వాత వాటిని ఔషధ కంపెనీలకు సరఫరా చేయా లని కేంద్రం భావించింది. అయితే ఆ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టలేదు. 1940వ సంవత్సరపు డ్రగ్స్ అండ్ కాస్మొటిక్స్ చట్టం దిగుమతులు, తయారీ, పంపిణీ, విక్రయానికి సంబంధించి నిబంధనలు నిర్దేశించింది. కానీ బ్రెయిలీ లిపి ముద్రణను తప్పనిసరి చేయలేదు.


టెక్నాలజీ సాయంతో%ౌ

%జర్నలిజంలో మాస్టర్స్ డిగ్రీ చేస్తున్న జుహైబ్ ఖాన్ పూర్తి అంధుడు. మందుల ప్యాకేజీలపై బ్రెయిలీ లిపి లేకపోవడంతో టెక్నాలజీని ఆశ్రయించాల్సి వస్తోందని ఆయన తెలిపారు. టెక్ ఫ్రీడమ్, టెక్ బ్యాక్ వంటి యాప్స్ను ఉపయోగిస్తూ మందుల పేర్లతో పాటు వాటి తయారీలో వాడిన రసాయనాలను గురించి కూడా తెలుసుకుం టున్నారు. అయితే బ్రెయిలీ ప్యాకేజింగ్కు కృత్రిమ మేథ ప్రత్యామ్నాయం కాబోదని, మందును స్కానింగ్ చేసి ఆడియో నోట్ను వినడానికి ఎక్కువ సమయం పడుతుందని ఆయన చెప్పారు. పైగా టెక్నాలజీని ఉపయోగించడం అందరికీ తెలియదని, యాప్ల వాడకంలో ఇబ్బంది పడతాయని తెలిపారు. సిరప్ బాటిల్స్ అన్నీ ఒకేలా ఉంటాయని, అలాంటప్పుడు షాపులోని సిబ్బందిపై ఆధారపడాల్సి వస్తుందని ఓ హాస్టల్లో ఉంటున్న యువకుడు చెప్పాడు.

న్యాయస్థానాలు తీర్పులు ఇచ్చినా%ౌ

%మందులపై బ్రెయిలీ లిపి ముద్రణకు సంబంధించి సుప్రీంకోర్టు సహా పలు న్యాయస్థానాలు స్పష్టమైన తీర్పులు ఇచ్చినప్పటికీ ఆ%ం డీల% దిశగా ఎలాంటి చర్యలు చేపట్టలేదు. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ కూడా ప్రభుత్వం తరఫున న్యాయస్థానానికి తన స్పందనను తెలియజేయలేదు. సీసాలు సహా మందుల ప్యాకేజీలపై విధిగా బ్రెయిలీ లిపిని ముద్రించేలా సంబంధిత మంత్రిత్వ శాఖలు చర్యలు చేపట్టాలని ఢిల్లీ హైకోర్టు న్యాయవాది పీయుష్ కుమార్ కోరారు. ఔషధ తయారీ కంపెనీల్లో తరచుగా తనిఖీలు చేయాలని, నిబంధనలు పాటించని సంస్థలపై జరిమానాలు విధించాలని సూచించారు.

## భూమి కంపిస్తే భూకంపం.. మరి చంద్రుడు కంపిస్తే.. ఏం జరుగుతుంది..?




భూమ్మీద అత్యంత వినాశనం కల్గించే ప్రకృతి వైపరీత్యం భూకంపం. భారత్‌లో ఉత్తరాదిన తరచుగా ఈ భూకంపాలు సంభవిస్తూనే ఉంటాయి. టెక్టానిక్ ప్లేట్ల కదిలికల కారణంగానే ఈ భూకంపాలు సంభవిస్తాయన్న సంగతి తెలిసిందే. భూమి లోపలి పొరల్లో అత్యంత ఉష్ణోగ్రత ఉంటుందని, చిక్కటి ద్రవరూపంలో ఉన్న ఆ భాగంపై అనేక పొరలు ఉంటాయని చదువుకున్నాం. వాటిపై తేలియాడే భూమి పైపొరల్లో (టెక్టానిక్ ప్లేట్లు) కదలికలు, ఘర్షణ కారణంగా భూకంపాలు సంభవిస్తూ ఉంటాయి. సరిగ్గా ఇదే తరహా పరిస్థితి భూమి చుట్టూ తిరుగుతున్న చంద్రుడిపై కూడా ఉంది. ఆ కారణంగా అక్కడ కూడా కంపనాలు, ప్రకంపనాలు సంభవిస్తూ ఉంటాయి. వాటిని ఇంగ్లిష్‌లో మూన్‌క్వేక్స్ అంటారు. అంటే మనం చంద్రకంపాలు అనుకోవాలి. ఇప్పుడు ఇదంతా ఎందుకంటే.. చంద్రుడిపై వివిధ దేశాలు చేస్తున్న పరిశోధనల్లో సరికొత్త విషయం వెలుగుచూసింది. అదేంటంటే.. చంద్రుడు క్రమక్రమంగా కుంచించుకుపోతున్నాడు. అవును.. చంద్రుడి లోపలి భాగం చల్లబడుతోంది. ఆ కారణంగా చంద్రుడు ఉపరితలనం నుంచి కొద్దికొద్దిగా కుంచించుకుపోతున్నాడు. దీంతో చంద్రుడి ఉపరితలంపై ముడతలు ఏర్పడి, అక్కడి చంద్రగోలిక (చంద్రుడి ఉపరితల) స్వరూపం మారిపోతోంది. క్రస్ట్ ఎగుడుదిగుడుగా మారడంతో గండికోటను తలపించే క్లిఫ్ (నిట్టనిలువు లోయ)లు ఏర్పడుతున్నాయి. చంద్రుడు కుంచించుపోవడం వల్ల చంద్రకంపాలు కూడా ఏర్పడుతున్నాయి. ఈ పరిణామం ఆసక్తిని రేకెత్తించడంతో పాటు ఆందోళనకు కారణమవుతోంది. ఎందుకంటే.. చంద్రుడి ఉపరితలంపై భారత్ సహా అనేక దేశాలు పరిశోధనలు చేస్తున్నాయి. చంద్రుడి ఉపరితలంపై ఏర్పడుతున్న మార్పులను బట్టి అక్కడి టెక్టానిక్ ప్లేట్లు చాలా చురుగ్గా కదులుతున్నాయని అర్థమవుతోంది. చంద్రగోళంపై స్థిరమైన పరిస్థితులు లేవని, అత్యంత క్రియాశీలంగా.. ఇంకా చెప్పాలంటే అస్థిరంగా ఉన్నాయని స్పష్టమవుతోంది. అక్కడికి చేరుకునే వ్యోమగాములకు పరిచయం లేని వాతావరణ పరిస్థితుల నుంచే కాదు, చంద్రకంపాల ముప్పు కూడా పొంచి ఉంది. ఈ మధ్యనే ప్లానెటరీ సైన్స్ జర్నల్‌లో ప్రచురితమైన "టెక్టానిక్స్ అండ్ సీస్మిసిటీ ఆఫ్ ది లూనార్ సౌత్ పోలార్ రీజియన్" అనే పరిశోధనాపత్రనంలో అంశాలను పేర్కొన్నారు. థామస్ ఆర్ వాట్టర్స్ నేతృత్వంలో సాగిన ఈ పరిశోధనలో ఇంకా అనేక ఆసక్తికరం, ఆందోళన కల్గించే అంశాలున్నాయి. లక్షల సంవత్సరాల కాలం పాటు సాగిన ప్రక్రియలో చంద్రుడు 150 అడుగుల మేర కుంచించుకుపోయినట్టు గుర్తించారు. ఈ క్రమంలో తరచుగా చంద్రకంపాలు ఏర్పడుతున్నాయని, వాటిలో కొన్ని ఓ మోస్తరు తీవ్రత కల్గినవేనని అంచనా వేస్తున్నారు. చంద్రుడిపై పరిశోధనల కోసం అక్కడికి మానవసహిత స్పేస్‌షిప్‌లను పంపించాని భావించేవారు అక్కడ ఏర్పడే చంద్రకంపాలను అర్థం చేసుకోవాల్సిన అవసరం చాలా ఉందని కూడా ఈ పరిశోధనాపత్రం చెబుతోంది. దాన్ని బట్టి ల్యాండింగ్ సైట్ నిర్ణయించుకోవడం, సురక్షిత ప్రాంతంలో వ్యోమగాముల ఆవాసాలు ఏర్పాటు చేయడానికి ఈ పరిశోధనలు ఉపయోగపడతాయి.

## 5 నిమిషాల్లోనే ఫుల్ ఛార్జ్, ఏకంగా 482 కిలోమీటర్ల రేంజ్..



ప్రస్తుతం ఈవీ మార్కెట్ విస్తరిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల తయారీ రంగం జోరందుకుంటోంది. పర్యావరణ రక్షణపై పెరుగుతోన్న ఆసక్తి, ప్రభుత్వాలు సైతం ఎలక్ట్రిక్ వెహికిల్స్‌కు రాయితీలు ప్రకటించడంతో ఈ రంగం రోజురోజుకీ అభివృద్ధి చెందుతోంది. అయితే విద్యుత్‌తో నడిచే వాహనాల్లో ఎదురయ్యే ప్రధాన సమస్య ఛార్జింగ్. ఈవీ రంగం శరవేగంగా విస్తరిస్తోన్నా, వాటికి అనుగుణంగా ఈవీ ఛార్జింగ్ మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రావడం లేదు. ప్రపంచ వ్యాప్తంగా పెట్రోల్ / డీజిల్ వినియోగ వాహనాలు ఎలక్ట్రిక్ వాహనాలుగా రూపాంతరం చెందుతోన్న నేపథ్యంలో.. వాటికి తగినట్లుగా ఛార్జింగ్ స్టేషన్స్ ఏర్పాటు కావడం లేదు. ఇక ప్రస్తుతం అందుబాటులో ఉన్న బ్యాటరీలు సైతం ఫుల్ ఛార్జ్ కావడానికి ఎక్కువ సమయం పట్టడం, చార్జింగ్‌కు కూడా తక్కువ ఇవ్వడం సమస్యగా మారింది. దీంతో ఛార్జింగ్ స్టేషన్స్ వద్ద గంటల కొద్దీ ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉంది. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు పరిశోధకులు కీలక నిర్ణయం తీసుకున్నారు. అమెరికా కార్నెల్ యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు ఈ దిశగా వేగంగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా అధునాతన లిథియం బ్యాటరీని రూపొందించారు. అధునాతన సాంకేతకతతో రూపొందించిన ఈ బ్యాటరీ చార్జింగ్ కావడానికి కేవలం ఐదు నిమిషాలే పడుతుంది. 5 నిమిషాల్లో బ్యాటరీ ఫుల్ కావడం ఈవీ రంగంలో గేమ్ ఛేంజర్ అని చెబుతున్నారు. ఇక ఒక్కసారి ఫుల్ ఛార్జ్ చేస్తే ఏకంగా 482 కిలోమీటర్లు దూసుకెళ్లొచ్చు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఈవీ కార్లు, ఎలక్ట్రిక్ స్కూటర్లకు ఫాస్ట్ ఛార్జింగ్ అవకాశం ఉన్నా.. ఛార్జింగ్ ఫుల్ కావడానికి కనీసం అర్ధగంట పడుతుంది. కార్నెల్ యూనివర్సిటీ రీసెర్చర్స్ టీం చేపట్టిన పరిశోధనలు పూర్తి స్థాయిలో విజయవంతమైతే.. ఈవీ రంగంలో అద్భుతమని మార్కెట్ వర్గాలు చెబుతున్నారు. కార్నెల్ యూనివర్సిటీ రీసర్చ్ టీం చేపట్టిన ఈ బ్యాటరీ ప్రస్తుతం అభివృద్ధి దశలో ఉండగా త్వరలోనే మార్కెట్లోకి అందుబాటులోకి రానుంది.

## సంచలనం.. మనిషి మెదడులో తొలిసారిగా చిప్ అమరిక.. న్యూరోటెక్నాలజీ కీలక ప్రకటన..



ఆధునిక యుగంలో టెక్నాలజీ అత్యంత వేగంగా పెరుగుతోంది. ఈ క్రమంలో నేరుగా మనిషి మెదడు, కంప్యూటర్‌ల మధ్య కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పరచడమే లక్ష్యంగా అడుగులు ముందుకు పడుతున్నాయి. టెస్లా దిగ్గజం ఎలాన్ మస్క్ సహ వ్యవస్థాపకుడిగా 2016లో స్థాపించిన న్యూరోటెక్నాలజీ కంపెనీ 'న్యూరాలింక్' చేపట్టిన కీలకమైన ప్రయోగం ప్రపంచవ్యాప్తంగా ముఖ్యాంశంగా మారింది. మొట్టమొదటిసారిగా ఒక పేషెంట్ మెదడులో న్యూరాలింక్ చిప్‌ను అమర్చినట్లు ఎలాన్ మస్క్ తెలిపారు. ఈ ప్రయోగం ఆశాజనక ఫలితాలను కూడా అందిస్తోంటూ.. ఎలాన్ మస్క్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. "సోమవారం మొదటిసారి మనిషి మెదడులో న్యూరాలింక్‌ను అమర్చారు. పేషెంట్ కోలుకుంటున్నాడు. ఆరంభ ఫలితాలు ఆశాజనకంగా ఉన్నాయి. నాడీ కణాలను (న్యూరాన్ స్పైక్ డిటెక్షన్) గుర్తించడం ఖచ్చితంగా కనిపిస్తోంది" అని న్యూరాలింక్ సీఈఓ ఎలాన్ మస్క్ పేర్కొన్నారు. కాగా.. కంప్యూటర్‌తో మానవ మెదడు నేరుగా సమన్వయం చేసుకొనే 'బ్రెయిన్ -కంప్యూటర్ ఇంటర్‌ఫేస్' ప్రయోగాలకు అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ గతేడాది మేలో ఆమోదం తెలిపింది. న్యూరాలింక్ చిప్‌ను ఇప్పటికే పందులు, కోతుల్లో విజయవంతంగా పరీక్షించారు. ఈ సాధనం అత్యంత సురక్షితమైనదని, విశ్వసనీయమైందని న్యూరాలింక్ సంస్థ నిపుణులు చెప్పారు. దీని సాయంతో ఒక కోతి పాంగ్ వీడియో గేమ్‌ను ఆడినట్లు కూడా వెల్లడించారు. కాగా.. మనిషి సామర్థ్యాలను ఉత్తేజం చేయడం, పార్కిన్సన్స్ వంటి నాడీ సంబంధిత వ్యాధులకు చికిత్స ప్రధాన లక్ష్యాలుగా ఈ ప్రయోగం కొనసాగుతోందని సంస్థ పేర్కొంది. మనుషులు, కృత్రిమ మేధస్సు మధ్య సహజీవన సంబంధాన్ని సాధించడం ఒక ఆశయంగా ఉందని గతంలో న్యూరాలింక్ కంపెనీ పేర్కొంది. 5 నాణేల పరిమాణంలో ఉండే చిప్‌ను సర్జరీ ద్వారా మనిషి మెదడులో అమర్చుతారు. ఇది సాంకేతికత ఆధారంగా ఈ చిప్ పనిచేస్తుంది. కాలిఫోర్నియా కేంద్రంగా కార్యకలాపాలు కొనసాగిస్తున్న 'న్యూరాలింక్' కంపెనీలో 400 కంటే ఎక్కువ మంది నిపుణులు పనిచేస్తున్నారు. కాగా.. ఈ కంపెనీ ప్రయోగాల కోసం ఇప్పటికే 363 మిలియన్ డాలర్ల నిధులు సేకరించి.. ప్రయోగాలను కొనసాగిస్తోంది.

# మారుతీ సుజుకీ నుంచి గాల్లో ఎగిరే కార్లు..? ఈ మినీ ఎలక్ట్రిక్ ఎయిర్ కాప్టర్లతో ట్రాఫిక్ కష్టాలు తప్పినట్టే!



దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకీ నుంచి భారత మార్కెట్లోకి ఎగిరే కార్లు రానున్నాయి. పేరెంట్ కంపెనీ అయిన సుజుకీతో కలిసి ఎలక్ట్రిక్ ఎయిర్ కాప్టర్ల అభివృద్ధిలోకి మారుతీ అడుగుపెట్టింది. నివేదిక ప్రకారం.. ఈ ఎలక్ట్రిక్ ఎయిర్‌కాప్టర్లు డ్రోన్‌ల కన్నా చాలా పెద్దవిగా ఉంటాయి. కానీ, సాంప్రదాయ హెలికాప్టర్‌ల కన్నా చిన్నవిగా ఉంటాయి. పైలట్‌తో సహా కనీసం మొత్తం ముగ్గురు వ్యక్తులు ఈ మినీ ఎయిర్ కాప్టర్లలో ప్రయాణించవచ్చు. భారత్‌కు విస్తరించే ముందు జపాన్, అమెరికాలో ఈ కొత్త మొబిలిటీ సొల్యూషన్‌లను ప్రవేశపెట్టాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఎయిర్ టాక్సీలు అందుబాటులోకి వస్తే రవాణాలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకురానుంది. మారుతి కేవలం అమ్మకాల కోసం మాత్రమే భారత మార్కెట్‌పై దృష్టి పెట్టడం కాకుండా ఖర్చులను తగ్గించుకోవడానికి స్థానిక తయారీని కూడా పరిశీలిస్తోంది.

### భారత్‌లో లాంచ్ ఎప్పుడంటే? :



ఈ విజన్‌ని రియాలిటీగా మార్చేందుకు ఏవియేషన్ రెగ్యులేటర్ తో మారుతి సుజుకీ చర్చలు జరుగుతున్నాయని సుజుకీ మోటార్ అసిస్టెంట్ మేనేజర్ కెంటో ఒగురా వెల్లడించారు. రాబోయే మారుతీ ఎగిరే కార్లను 'స్కైడ్రైవ్' పేరుతో ఆవిష్కరించనున్నారు. జపాన్‌లో 2025 ఒసాకా ఎక్స్‌పోలో మారుతీ ఎలక్ట్రిక్ ఎయిర్ కాప్టర్లను విడుదల చేయాలని భావిస్తున్నారు. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమంలో భాగంగా ఈ టెక్నాలజీని చివరికి భారత్‌కు విస్తరించాలని మారుతి భావిస్తోంది. ఎగిరే కార్లకు దేశంలోని వినియోగదారుల నుంచి ఎలాంటి రెస్పాండ్ ఉంటుంది? కస్టమర్లు ఎలా రిసీవ్ చేసుకుంటారు అనేదానిపై అంచనా వేస్తోంది. ఇందుకోసం పార్టనర్లను కూడా గుర్తించాలని కంపెనీ భావిస్తోంది. ప్రస్తుతం భారత్‌లో మార్కెట్ పరిశోధనను నిర్వహిస్తోంది. దేశ మార్కెట్లో ఎయిర్ కాప్టర్లు విజయవంతం కావాలంటే.. కస్టమర్లను ఆకట్టుకునేలా సరసమైన ధరలోనే ఉండాలని ఒగురా అభిప్రాయపడ్డారు.

### హెలికాప్టర్‌కు ఎయిర్ కాప్టర్లకు మధ్య తేడా ఏంటి? :

టేకాఫ్ సమయంలో 1.4 టన్నుల బరువున్న ఎయిర్ కాప్టర్.. సంప్రదాయ హెలికాప్టర్‌లో దాదాపు సగం బరువు ఉంటుంది. ఈ తేలికైన బరువు కలిగిన ఎయిర్‌కాప్టర్ చాలా సులభంగా భవనాలపై నుంచి టేకాఫ్, ల్యాండింగ్ అయ్యేందుకు వీలుంటుంది. విద్యుదీకరణ కారణంగా విమాన విడిభాగాల సంఖ్య గణనీయంగా తగ్గిందని, దీని వల్ల తయారీ, నిర్వహణ ఖర్చులు తగ్గాయని నివేదిక పేర్కొంది.

### ఏయే నగరాల్లోకి రావొచ్చుంటే? :

చూడటానికి మినీ హెలికాప్టర్ మాదిరిగా ఉండే ఈ మారుతీ ఎలక్ట్రిక్ ఎయిర్‌కాప్టర్లు సాధారణ హెలికాప్టర్ బరువులో సగం ఉంటుంది. భవనాల పైభాగంలో సులభంగా ల్యాండ్ చేసే విధంగా ఈ మినీ ఎయిర్‌కాప్టర్లను డిజైన్ చేయడం జరిగింది. పార్కింగ్ సమస్య కూడా ఉండకపోవచ్చు. దేశంలోకి ఈ ఎయిర్ కాప్టర్లు అడుగుపెట్టిన తర్వాత ముందుగా కొన్ని ప్రధాన నగరాల్లో ఎక్కువగా వినియోగంలోకి వచ్చే ఛాన్స్ కనిపిస్తోంది. అంతేకాదు.. ఇతర



నగరాలైన హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ముంబై, పూణె, కోల్‌కతా, ఢిల్లీ వంటి ప్రధాన మహానగరాల్లో మొదటి దశలో ఈ ఎయిర్ కాప్టర్లను అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు. అదేగానీ జరిగితే భవిష్యత్తులో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టినట్టే అవుతుంది. ఎలాంటి ట్రాఫిక్ రద్దీ లేకుండా నిర్దేశిత గమ్యానికి తొందరగా చేరుకోవడానికి వీలుపడనుంది.

# డీప్‌ఫేక్.. రూ.207కోట్లు హాంఫట్! నేరగాళ్ల కొత్త పంథా.. తస్మాత్ జాగ్రత్త!

అందుబాటులోకి వస్తున్న అత్యాధునిక సాంకేతికత ఎంత మేర ప్రయోజనకం చేకూరుస్తోందో.. అంతే విధంగా ప్రమాదాలను తెచ్చిపెడుతోంది. నేరగాళ్ల చేతుల్లోకి వెళ్తున్న సాంకేతికత సామాన్యులతో విద్యావేత్తలు, సెలబ్రిటీలు, పలు సంస్థలకు కూడా కీడు చేస్తోంది. దానికి ప్రత్యక్ష ఉదాహరణ ఇటీవల అందుబాటులోకి వచ్చిన ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ). ఈ ఏఐ సాయంతో అభివృద్ధి చేసిన డీప్‌ఫేక్ టెక్నాలజీ ఇప్పుడు అందరికీ బెంబేలెత్తిస్తోంది. ఇప్పటికే దీని బారిన హీరోయిన్లు రష్మికా మందన, ఆలియాభట్, కత్రీనా కైఫ్‌లతో పాటు హీరో అక్షయ్ కుమార్ కూడా పడ్డారు. ఇది కేవలం వీడియోలకు మాత్రమే పరిమితం కావడం లేదు. ఈ డీప్ ఫేక్ వీడియోలను వినియోగించి మోసగాళ్లు భారీ మోసాలకు పాల్పడుతున్నారు. ఏకంగా పెద్ద పెద్ద కంపెనీలకే షాక్‌ఇస్తున్నారు. ఇటీవల ఈ డీప్‌ఫేక్ వీడియోను ఉపయోగించుకొని హాంకాంగ్‌కు చెందిన ఓ మల్టీనేషనల్ కంపెనీ నుంచి ఏకంగా రూ. 207కోట్లు కొట్టేశారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం..



### మోసం ఎలా చేశారంటే..

యూకేకి చెందిన ఓ మల్టీనేషనల్ కంపెనీకి ప్రపంచ వ్యాప్తంగా బ్రాంచ్‌లు ఉన్నాయి. హాంకాంగ్‌లో కూడా దీనికి ఓ బ్రాంచ్ ఉంది. ఈ క్రమంలో కంపెనీ హెడ్ ఆఫీసు నుంచి మొదట ఓ సీక్రెట్ ఆపరేషన్ చేస్తున్నామని, అందుకోసం డబ్బు పంపాలని అకౌంట్స్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులకు మెయిల్ ద్వారా ఆదేశాలిచ్చారు. ఆ తర్వాత వీడియోకాల్ చేశారు. ఈ వీడియో కాల్ చేశారు. ఆ కాల్లో ఆ కంపెనీకి చెందిన చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్(సీఎఫ్ఓ)తో పాటు మరికొంతి ఉన్నతాధికారుల ముఖాల్ని డీప్‌ఫేక్ టెక్నాలజీ సాయంతో తయారు చేసి, వారు మాట్లాడుతున్నట్లు ఆదేశాలిచ్చారు. దీంతో సిబ్బంది మెయిల్‌తో పాటు వీడియో కూడా తమ ఉన్నతాధికారులు చేయడంతో వెంటనే సిబ్బంది వారు సూచించిన ఖాతాలకు డబ్బును విడతల వారీగా ట్రాన్స్‌ఫర్ చేశారు. వారం రోజుల పాటు ఈ తంతు నిర్వహించారు. ఇలా మొత్తం 25.6మిలియన్ డాలర్లు అంటే మన కరెన్సీలో రూ. 207కోట్లను వేరు వేరు ఖాతాల్లోకి బదిలీ చేయించారు. ఈ క్రమంలో హెడ్ ఆఫీసుకు వెళ్లిన ఆ బ్రాంచ్ అకౌంట్ అధికారులు అసలు విషయాన్ని గ్రహించి షాక్‌కు గురయ్యారు. దీంతో కంపెనీ సిబ్బంది పోలీసులకు ఆశ్రయించారు.


### పక్కా ప్లాన్ ప్రకారమే..

ఈ నేరానికి పాల్పడిన దుండగులు పక్కా ప్లాన్ ప్రకారమే ఈ దోపిడీకి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ముందుగా కంపెనీకి చెందిన హెడ్ ఆఫీస్ చీఫ ఫైనాన్షియల్ ఆఫీసర్ తో పాటు కీలక సిబ్బంది ముఖాలను డీప్ ఫేక్ చేశారన్నారు. వాళ్ల మాట తీరును కూడా గ్రహించి ఆ విధంగానే వీడియో కాల్లో మాట్లాడారు. దీంతో అకౌంట్స్ చూసే బ్రాంచ్‌లోకి అధికారులు వీడియో కాల్లో మాట్లాడుతున్నది తమ ఉ?న్నతాధికారులే అని భావించి డబ్బులు పంపించినట్లు నిర్ధారించారు.

# అంతరిక్షంలో ట్రాఫిక్ జామ్ సమస్య.. స్పేస్‌లో చక్కర్లు కొడుతున్న 12,930 ఉపగ్రహాలు



మహానగరాల్లో రోజురోజుకూ జనాభా పెరగడం.. దాంతో పాటు వాహనాల సంఖ్య కోట్లలోకి చేరడం.. ఫలితంగా ట్రాఫిక్ సమస్యతో నగరం నరకప్రాయంగా మారడం చూస్తూనే ఉన్నాం. నేల మీదే కాదు.. నింగిలో కూడా ఇదే సమస్య. కాకపోతే ఇక్కడ వాహనాలు.. అక్కడ శాటిలైట్ వ్యర్థాలు. అంతరిక్షంలో ట్రాఫిక్ జాం స్పేస్ ఇండస్ట్రీని పీడిస్తున్న పెను సంక్షోభం ఇది. ప్రపంచ దేశాలన్నీ ఇప్పుడు ఆకాశమే హద్దు అంటూ అంతరిక్ష ప్రయోగాల్లో పోటీ పడుతున్నాయి. స్పేస్‌ఎక్స్ లాంటి ప్రైవేట్ సంస్థలు కూడా ఎడాపెడా ప్రయోగాలు చేస్తూ నింగి వైపే చూస్తున్నాయి. దాని ఫలితంగా వినువీధిలో ఉపగ్రహ వ్యర్థాల పరిమాణం పెరిగిపోతోంది. రోదసీలో భారీ సంఖ్యలో వ్యర్థాలు పేరుకుపోయి శిథిలాల కుప్పగా మారబోతోంది అంతరిక్షం. స్పేస్ కంపెనీలతో పాటు స్పేస్ సైంటిస్టుల్ని కూడా కలవరపెడుతున్న అంశమిది. గత ఏడాది ప్రపంచవ్యాప్తంగా విజయవంతమైన ఉపగ్రహ ప్రయోగాలు 2 వేల 917. 1957 నుంచి 1987 దాకా 30 ఏళ్లలో జరిగిన మొత్తం అంతరిక్ష ప్రయోగాల కంటే.. ఒక్క 2023లో ఎక్కుపెట్టిన ఉపగ్రహాల సంఖ్యే ఎక్కువ. ప్రస్తుతం అంతరిక్షంలో ఏకంగా 12 వేల 930 ఉపగ్రహాలు భూమి చుట్టూ తిరుగుతున్నాయ్. వీటికి తోడు స్పేస్‌లోకి చేరాక విఫలమైనవి, కొంతకాలం పని చేసి చేతులెత్తేసినవి కాలపరిమితి ముగిసి భూమితో లింకులు తెగిపోయినవి



మరో పాతిక వేలు. ఇవన్నీ కూడా భూమి చుట్టూ తిరుగుతూనే ఉన్నాయి. మొత్తమ్మీద 2023 చివరికల్లా అంతరిక్షంలో 8 వేల టన్నుల శాటిలైట్ వ్యర్థాలు అంతరిక్షంలో పోగైనట్టు తేలింది. దీన్నిబట్టి అర్థం చేసుకోండి స్పేస్‌లో ఎంత రద్దీ ఏర్పడిందో. అంతరిక్ష వ్యర్థాలతో లెక్కలేనన్ని ప్రమాదాలు పొంచిఉన్నాయి. స్పేస్ ఇండస్ట్రీకి చుక్కలు కనిపిస్తున్నాయి. భూ కక్ష్యలో తిరుగుతున్న యాక్టివ్ ఉపగ్రహాలను ఈ వ్యర్థాలు ఢీకొంటే.. ఎంతో శ్రమకోర్చి ప్రయోగించిన ఉపగ్రహాల ఆయువు అర్ధాంతరంగా ఆగిపోతుంది. 1981లో కాస్మోస్-1275 ఉపగ్రహం ఇలాగే పేలిపోయింది. 2006లో ఎక్స్‌ప్రెస్ అనే రష్యన్ శాటిలైట్ గుర్తు తెలియని శకలం దెబ్బకు అడ్రస్ లేకుండా పోయింది. 2009లో టెరా, 2010లో ఆరా 2013లో జియోస్.. ఇవన్నీ కూడా స్పేస్‌లో ట్రాఫిక్ వల్లే నాశనమయ్యాయి. 2009లో 950 కిలోల బరువున్న కాస్మోస్, 560 కిలోల ఇరీడియం ఉపగ్రహాలు ఒకదాన్నొకటి ఢీకొని అంతరిక్షంలోనే పేలిపోయాయి. వినువీధిలో రెండు భారీ ఉపగ్రహాలు పరస్పరం ఢీకొట్టడం అదే తొలిసారి! ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌కి సైతం ఈ వ్యర్థాలతో ముప్పు తప్పేలా లేదు. నింగిలో 27 వేల అంతరిక్ష వస్తువులుంటే వీటిలో 80 శాతం వ్యర్థాలే. వీటికితోడు అమెరికా, రష్యా, భారత్, చైనా యాంటీ శాటిలైట్ పరీక్షలు నిర్వహించడం రోదసీకి ముప్పు కలిగిస్తోంది. అంతరిక్షంలో ఏర్పడే ట్రాఫిక్ జామ్‌కి ఇస్రో కూడా బాధితురాలే. అంతరిక్షంలో పేరుకున్న వ్యర్థాల వల్లే శ్రీహరికోట నుంచి చేసిన ప్రయోగం నిమిషం పాటు ఆలస్యమైంది. ఆ తర్వాత వసుధైక కుటుంబం స్ఫూర్తితో స్వచ్ఛందంగా స్పేస్‌ను తన వంతుగా ఖాళీ చేసింది ఇస్రో. ఆర్బిట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అనే ప్రక్రియతో స్పేస్‌లో రద్దీని నియంత్రించే ప్రయత్నం కూడా జరుగుతోంది. కానీ.. శాశ్వత పరిష్కారం కోసం ఎదురుచూస్తూనే ఉంది స్పేస్‌లో ట్రాఫిక్ సమస్య.

# మూవీ రివ్యూ : సరిపోదా శనివారం




నటీనటులు: నాని-ఎస్.జె.సూర్య-ప్రియాంక మోహన్-సాయికుమార్-మురళీ శర్మ-అదితి బాలన్-అభిరామి-హర్షవర్ధన్-విష్ణు ఓయ్- అజయ్-సత్యప్రకాష్-అనిత చౌదరి-ఆలీ తదితరులు

సంగీతం: జేక్స్ బిజోయ్

ఛాయాగ్రహణం: మురళి.జి

నిర్మాతలు: డీవీవీ దానయ్య-కళ్యాణ్ దాసరి

రచన-దర్శకత్వం: వివేక్ ఆత్రేయ గత ఏడాది దసరా లాంటి మాస్ మూవీ.. హాయ్ నాన్న లాంటి క్లాస్ చిత్రంతో ప్రేక్షకులను మెప్పించాడు నాని. ఇప్పుడు అతను మాస్-క్లాస్ మిక్స్ అయిన 'సరిపోదా శనివారం' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. కథ పరంగా కొత్తగా ఉంటూనే మాస్ ఎలిమెంట్స్ కూడా ఉన్న సినిమాలా కనిపించిన 'సరిపోదా శనివారం' మంచి అంచనాల మధ్య ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మరి ఆ అంచనాలను సినిమా ఏమేర అందుకుందో చూద్దాం పదండి.




కథ: సూర్య (నాని)కు చిన్నతనం నుంచి కోపం ఎక్కువ. దాన్ని ఎలా నియంత్రించాలో తల్లిదండ్రులకు అర్థం కాదు. ఐతే అనారోగ్యం వల్ల చనిపోవడానికి ముందు తన కోపాన్ని వారంలో ఒక్క రోజు మాత్రమే చూపించాలని సూర్య దగ్గర మాట తీసుకుంటుంది తల్లి. ఆ ప్రకారం అతను వారంలో మిగతా రోజులు ఎవరి మీద కోపం వచ్చినా దాచుకుని.. ఒక్క శనివారం మాత్రం ఆ కోపాన్ని తీర్చుకోవడం అలవాటు చేసుకుంటాడు. ఈ క్రమంలో తప్పులు చేసిన చాలామందికి శనివారాల్లో బుద్ధి చెబుతుంటాడు. ఐతే ఒక సందర్భంలో సీఐ దయానంద్ (ఎస్.జె.సూర్య) మీద సూర్యకు కోపం వస్తుంది. కానీ పరమ రాక్షసుడిగా పేరున్న దయను ఢీకొట్టడంతో సూర్య తీవ్ర ఇబ్బందుల్లో పడతాడు. మరి ఆ ఇబ్బందులేంటి.. వాటిని అధిగమించి దయ మీద సూర్య పైచేయి సాధించగలిగాడా అన్నది మిగతా కథ.

కథనం-విశ్లేషణ:

కొత్త కథ.. కమర్షియల్ సినిమా.. ఇవి రెండూ ఒక ఒరలో ఒదగని రెండు కత్తుల్లాంటివి. చాలా కొత్తగా.. క్రేజీగా అనిపించే కాన్సెప్ట్ తీసుకుంటే దానికి సూటయ్యే శైలిలోనే చెప్పాలి. అలా కాకుండా దానికి మాస్ టచ్ ఇచ్చి కమర్షియల్ స్టైల్లో చెప్పాలని చూస్తే ఇంటెన్సిటీ దెబ్బ తినొచ్చు. ఆ కథకు.. దాని నడతకు పొంతన కుదరక మొత్తంగా సినిమా చెడిపోయే ప్రమాదం ఉంటుంది. కానీ అరుదుగా మాత్రం కొందరు దర్శకులు కొత్త ఐడియాలను కమర్షియల్ స్టయిల్లో చెప్పి.. ప్రేక్షకుల ఆమోదం పొందుతారు. 'గజిని' లాంటి సినిమాలు ఈ కోవకే చెందుతాయి. అందులో మనం చూసింది పూర్తిగా కొత్త కథ. ఐతే ఆ కథను కమర్షియల్ మీటర్లోనే మంచి బిగితో చెప్పి ఘనవిజయాన్నందుకున్నాడు మురుగదాస్. మరీ 'గజిని' స్థాయి క్రేజీ స్టోరీ అనలేం. అందులో ఉన్నంత బిగీ కనిపించకపోవచ్చు. కానీ 'సరిపోదా శనివారం ' కూడా దాంతో పోల్చగల కొత్తదనం ఉన్న కమర్షియల్ సినిమా. ఒక కొత్త ఐడియాను మాస్ కూడా మెచ్చేలా ప్రెజెంట్ చేయడంలో వివేక్ ఆత్రేయ విజయవంతమయ్యాడు. నా పేరు సూర్య.. అర్జున్ రెడ్డి.. డియర్ కామ్రేడ్ లాంటి చిత్రాల్లో యాంగర్ ఇష్యూస్ ఉన్న హీరో పాత్రలను చూశాం. 'సరిపోదా శనివారం'లో కూడా హీరోకు అలాంటి సమస్యే ఉంటుంది. కానీ ఆ చిత్రాలతో పోలిస్తే ఇక్కడ హీరో పాత్ర ఎంటర్టైనింగ్ గా సాగడం.. ఆ కోపంలో ఒక ట్విస్ట్ ఉండడమే దీన్ని ప్రత్యేకంగా నిలబెడుతుంది. అమ్మకిచ్చిన మాట కోసం వారంలో ఆరు రోజులు కోపాన్ని అణుచుకుని ఉంటూ ఒక్క శనివారం రోజు మాత్రం చెలరేగిపోయే హీరో కథ ఇది. వినడానికి క్రేజీగా అనిపించినా.. దీని మీద మూడు గంటల కథను నడిపించడం అంటే కత్తి మీద సాము లాంటి వ్యవహారమే. ఈ పాయింటుని కన్విన్సింగ్ గా చెప్పడం అంత తేలిక కాదు. దీని మీద కాసేపు కామెడీ చేయించి.. ఆ తర్వాత వేరే కథలోకి వెళ్లిపోవడం అంటే ఓకే కానీ..

మూడు గంటల నిడివితో ఓ కథను నడిపించడం.. అందులో వినోదం పండిస్తూనే ఇంటెన్స్ డ్రామాను కూడా వర్కవుట్ చేయడం అంత తేలిక కాదు. కానీ వివేక్ ఆత్రేయ ఈ పనిని సమర్థంగా చేయగలిగాడు. హీరో అలా శనివారం నియమం ఎందుకు పెట్టుకున్నాడు అనే విషయాన్ని ఆరంభంలోనే చాలా బలంగా.. ఎమోషనల్ టచ్ తో చెప్పడం ద్వారా ప్రేక్షకులను ఈ కథకు బాగా ప్రిపేర్ చేయగలిగాడు. ఆ తర్వాత ఓవైపు వినోదం పండిస్తూనే ఇంటెన్స్ డ్రామాతో ప్రేక్షకులను చాలా వరకు ఎంగేజ్ చేశాడు. పాటలు కూడా లేకుండా 2 గంటల 54 నిమిషాల నిడివితో సినిమా సాగడం వల్ల కొంత సాగతీతగా అనిపించడం ఒక్కటే 'సరిపోదా శనివారం'లో సమస్య. హీరో శనివారం మాత్రమే తన కోపాన్ని చూపించడం వెనుక కథేంటి.. ఈ విషయంలో తనెంచుకున్న పద్ధతేంటి.. ఈ అంశాలను చూపించడానికే తొలి అర్ధగంటను ఉపయోగించుకున్నాడు వివేక్ ఆత్రేయ. ఇది కొంచెం లెంగ్తీగా అనిపించినా.. ఎక్కడా ఆసక్తి తగ్గనీయకుండా హీరో పరిచయ సన్నివేశాలను క్రేజీగా డిజైన్ చేశాడతను. తెలుగులో చాలా కొత్తగా అనిపించే ఇంట్రో సీన్లలో ఇది ఒకటిగా నిలుస్తుంది. కథనం కొంచెం నెమ్మదిస్తున్న సమయంలో సీఐ దయాగా విలన్ పాత్రలో పరిచయమయ్యే ఎస్.జె.సూర్య తర్వాతి కథనాన్ని నడిపించే బాధ్యతను తాను తీసుకుంటాడు. సూర్య-మురళీ శర్మ మధ్య పెట్టి అన్నదమ్ముల గొడవ ట్రాక్ ను అసలు కథకు ముడిపెట్టిన తీరు బాగుంది. సూర్య పాత్రను భలేగా డిజైన్ చేయడం.. అతను తనదైన స్క్రీన్ ప్రెజెన్స్.. వెరైటీ నటనతో మెప్పించడంతో కథనం మరింత రసవత్తరంగా మారుతుంది. తిక్క క్యారెక్టర్లంటే చెలరేగిపోయే సూర్యకు.. నప్పే పాత్ర పడడంతో తన సీన్లు చాలా ఎంటర్టైనింగ్ గా మారాయి. హీరో-విలన్ తొలిసారి ముఖాముఖి ఎదురుపడే సీన్ భలేగా అనిపిస్తుంది. ఐతే తర్వాత వచ్చే రొమాంటిక్ ట్రాక్ దగ్గర మాత్రం 'సరిపోదా శనివారం' కొంచెం నెమ్మదిస్తుంది. అలాగే సోకులపాలెం ఊరికి సంబంధించిన వ్యవహారంలో కొంచెం నాటకీయత ఎక్కువైనట్లు అనిపిస్తుంది. హీరో.. విలన్ మధ్య క్లాష్ మొదలవడంతో ఇంటెర్వెల్ ముంగిట 'సరిపోదా శనివారం' ఊపందుకుంటుంది. ఇంటర్వెల్ బ్యాంగ్ బాగుంది. మాస్ కు గూస్ బంప్స్ ఇస్తుందా సీన్. విరామం దగ్గర వచ్చే మలుపుతో ద్వితీయార్ధం మీద ఆసక్తి పెరగడం.. తీరా చూస్తే సినిమా రెండో అర్ధంలో డౌన్ అయిపోవడం చాలా సినిమాల్లో చూస్తుంటాం. కానీ 'సరిపోదా శనివారం' ఆ కోవకు చెందదు. సెకండాఫ్ మొదలయ్యాక ఓ 40 నిమిషాలు రేసు గుర్రంలా పరుగెడుతుంది కథనం. విలన్ని దెబ్బ కొట్టడానికి హీరో వేసే స్కెచ్.. దీని చుట్టూ డ్రామాతో సన్నివేశాలు ఆసక్తికరంగా నడుస్తాయి. తర్వాత ఏం జరుగుతుందనే క్యూరియాసిటీని పెంచేలా ఉంటాయి సీన్లు. విలన్ని చిక్కుల్లో పడేయాలనుకుంటే.. హీరోను చిక్కుల్లో పడడం డ్రామాను మరింత రసవత్తరంగా మారుస్తుంది. ఇంత వరకు బాగానే అనిపించినా.. ప్రి క్లైమాక్సులో 'సరిపోదా శనివారం' ఉన్నట్లుండి నెమ్మదించి.. డీవియేట్ అవుతున్న భావన కలుగుతుంది. నేరుగా క్లైమాక్సుకు వెళ్లిపోకుండా కొన్ని అనవసర సీన్లతో దర్శకుడు కాలయాపన చేశాడనిపిస్తుంది. క్లైమాక్స్ కూడా కొంచెం లెంగ్తీగానే నడుస్తుంది కానీ.. అది ఆకట్టుకుంటుంది. మామూలుగా సాగిపోతున్న క్లైమాక్సులోకి సాయికుమార్ ఎంట్రీ ఇచ్చి దానికో కొసమెరుపు ఇచ్చాడు. దీంతో పతాక సన్నివేశం రసవత్తరంగా మారింది. ఓవరాల్ గా సినిమా కొంచెం లెంగ్తీగా.. కొన్ని చోట్ల నెమ్మదిగా అనిపించినా.. వాటిని మరిపించే పాజిటివ్ విషయాలు 'సరిపోదా శనివారం'లో చాలానే ఉన్నాయి. కొత్తదనాన్ని.. మాస్ అంశాలను బ్యాలెన్స్ చేస్తూ సాగిన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులనూ మెప్పిస్తుంది.

నటీనటులు:

క్లాస్ పాత్రలు అలవోకగా చేసేసే నాని.. మాస్ పాత్రలను మోయగలడా అనే సందేహాలుండేవి ఒకప్పుడు. 'ఎంసీఏ'లో ఆ ప్రయత్నం చేసినా అంతగా కుదిరినట్లు అనిపించలేదు. కానీ 'దసరా'తో మాస్ పాత్రల్లో కూడా ఒదిగిపోగలనని రుజువు చేసుకున్నాడు. ఇప్పుడు 'సరిపోదా శనివారం'లో అంత ఊర మాస్ లేకపోయినా.. క్లాస్ గా కనిపిస్తూనే మాస్ పండించాల్సిన క్యారెక్టర్లో నాని ఆకట్టుకున్నాడు. ఎక్కువ హడావుడి చేయకుండా.. తన స్టయిల్లో సటిల్ గానే ఈ పాత్రను పండించాడు. వీలైనంత మేర ప్రశాంతంగానే కనిపిస్తూ.. అవసరమైనపుడు ఉగ్రరూపం చూపించాల్సిన పాత్రలో నాని కరెక్ట్ మీటర్లో పెర్ఫామ్ చేశాడు. సూర్య పాత్రలో నాని చూపించిన స్టైల్ కూడా ఆకట్టుకుంటుంది. ఇక పెర్ఫామెన్స్ పరంగా నానిని ఎస్.జె.సూర్య డామినేట్ చేశాడు. కొంచెం తేడాగా ప్రవర్తించే.. సైకో లక్షణాలున్న పాత్రల్లో సూర్య తన ప్రత్యేకతను చాటుకుంటాడు. తనకు వివేక్ ఆత్రేయ అలాంటి పాత్రనే ఇవ్వడంతో ఇవ్వడంతో చెలరేగిపోయాడు. సినిమాలో హీరోను మించి గుర్తుండే పాత్ర సూర్యదే అంటే అతిశయోక్తి కాదు. తన పాత్ర కనిపించినపుడల్లా ప్రేక్షకుల్లో ఒక అటెన్షన్ వస్తుంది. అంత బాగా చేశాడు సూర్య. మరో కీలక పాత్రలో మురళీ శర్మ కూడా భలేగా చేశాడు. కొన్ని సీన్లలో కనిపించినా.. ప్రతిసారీ తన ముద్ర చూపించాడు. హీరో తండ్రి పాత్రలో సాయికుమార్.. అక్క క్యారెక్టర్లో అదితి బాలన్ కూడా పర్ఫెక్ట్ అనిపిస్తారు. తల్లి పాత్రలో అభిరామి కొన్ని నిమిషాలే కనిపించినా.. తన పాత్ర-నటన గుర్తుండిపోతాయి. హర్షవర్ధన్.. ఆలీ.. శివాజీ రాజా.. విష్ణు వీళ్లంతా తమ పరిధిలో బాగానే చేశారు.

సాంకేతిక వర్గం:

టెక్నికల్ గా 'సరిపోదా శనివారం' సౌండ్ ఫిలిమే. జేక్స్ బిజోయ్ బ్యాగ్రౌండ్ స్కోర్ తో మోత మోగించేశాడు. అక్కడక్కడా కొంచెం లౌడ్ అనిపిస్తుంది కానీ.. చాలా వరకు సన్నివేశాలను పరుగెత్తించడంలో తన బీజీఎం ముఖ్య పాత్ర పోషించింది. హీరో ఎలివేషన్ సీన్లు.. యాక్షన్ ఘట్టాల్లో స్కోర్ మంచి ఊపుతో సాగింది. సినిమాలో పూర్తి స్థాయి పాట ఒక్కటీ లేదు కానీ.. బిట్ సాంగ్స్ ఓకే అనిపిస్తాయి. మురళి.జి ఛాయాగ్రహణం కూడా చాలా బాగుంది. హీరో ఇంట్లో నడిచే ఫైట్లు.. క్లైమాక్స్ సీక్వెన్సులో కెమెరాతో సరికొత్త విన్యాసాలు చూస్తాం. అవి ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచుతాయి. నిర్మాణ విలువలు బాగున్నాయి. ఇక రైటర్ కమ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ.. తనను తాను ఈ చిత్రంతో కొత్తగా ఆవిష్కరించుకున్నాడు. ఇప్పటిదాకా తన కథలు కొత్తగా ఉన్నా.. వినోదం పంచినా.. వాటిలో కమర్షియాలిటీ తక్కువగా కనిపించేది. కానీ ఈసారి ఓ కొత్త ఐడియాకు మాస్ మసాలా జోడించి సినిమాను జనరంజకంగా మార్చాడు. ప్రధాన పాత్రలను డిజైన్ చేసుకున్న తీరు.. స్క్రీన్ ప్లే.. ఆసక్తికరంగా అనిపిస్తాయి. ప్రథమార్ధంలో కొన్ని చోట్ల.. ప్రి క్లైమాక్సులో కథనం కొంచెం నెమ్మదించిన భావన కలుగుతుంది తప్ప.. ఓవరాల్ గా వివేక్ పనితనానికి వంక పెట్టడానికి లేదు. రచయితగా.. దర్శకుడిగా అతడికి మంచి మార్కులు పడతాయి.



చివరగా: సరిపోదా శనివారం.. సరిపడా వినోదం

రేటింగ్- 3/5



## పొట్టి డ్రెస్సులో పూజా హెగ్డే.. స్టన్నింగ్ స్టైల్

సౌత్ ఇండియన్ స్టార్ హీరోయిన్ పూజా హెగ్డే తెలుగులో చివరిగా ఆచార్య సినిమాలో కనిపించింది. అంతకంటే ముందుగా రాధేశ్యామ్ సినిమాలో ప్రభాస్ కి జోడీగా నటించింది ఆ చిత్రంలో మంచి పెర్ఫార్మెన్స్ కి స్కోప్ ఉన్న పాత్రలో పూజా హెగ్డే నటించి మెప్పించింది. ప్యూర్ లవ్ స్టోరీగా రాధాకృష్ణ ఆ చిత్రాన్ని తెరకెక్కించడంతో పూజా హెగ్డే క్యారెక్టర్ ని చాలా స్ట్రాంగ్ గా డిజైన్ చేశారు. రాధేశ్యామ్ తర్వాత పూజా హెగ్డే కోలీవుడ్ లో విజయ్ కి జోడీగా బీస్ట్ మూవీలో నటించింది. ఆచార్య మూవీ అయితే బిగ్గెస్ట్ డిజాస్టర్ గా మారింది. దీని తర్వాత హిందీలో సర్కస్ లో రణవీర్ సింగ్ కి జోడీగా కనిపించింది. అలాగే కిసిక భాయ్ కిసికి జాన్ సినిమాలో సల్మాన్ ఖాన్ తో జతకట్టింది. ఈ రెండు డిజాస్టర్ అయ్యాయి. ఆ తరువాత ఏదో ప్రమాదం కారణంగా కాళ్లకి దెబ్బ తగలడంతో కొంతకాలం విశ్రాంతి తీసుకుంది. అదే సమయంలో గుంటూరు కారం సినిమాలో ఛాన్స్ మిస్ చేసుకుంది. అలాగే ఉస్తాద్ భగత్ సింగ్ ఆఫర్ కూడా పూజా హెగ్డే నుంచి శ్రీలీల చేతికి వెళ్ళిపోయింది. ఇలా వరుస దెబ్బల కారణంగా పూజా హెగ్డేకి అవకాశాలు కూడా తగ్గినట్లు టాక్ వినిపిస్తోంది. ఇప్పటి వరకు తెలుగు సినిమాలో ఈ బ్యూటీ కనిపించలేదు. కొన్ని ప్రాజెక్ట్స్ డిస్కషన్ స్టేజ్ లో ఉన్నట్లు టాక్ నడుస్తోంది. అయితే ఏవీ కన్ఫర్మ్ కాలేదు. హిందీలో దేవ అనే మూవీలో షాహిద్ కపూర్ కి జోడీగా నటిస్తోంది. అలాగే తమిళంలో సూర్య హీరోగా కార్తిక్ సుబ్బరాజు దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమాలో హీరోయిన్ గా కన్ఫర్మ్ అయ్యింది. ఈ అమ్మడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకి రాకున్న కూడా ఇన్ స్టాగ్రామ్ లో మాత్రం యాక్టివ్ గానే ఉంటుంది. ఎప్పటికప్పుడు గ్లామర్ ఫోటోలని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేస్తూ ఉంటుంది. అలాగే తనకి సంబందించిన ఇంటరెస్టింగ్ అప్డేట్స్ న కూడా ఇన్ స్టాగ్రామ్ లో ఫ్యాన్స్ తో పంచుకుంటుంది. ఈ బ్యూటీకి 27.3 మిలియన్ ఫాలోవర్స్ ఇన్ స్టాగ్రామ్ లో ఉన్నారు. ఈ కారణం పూజా హెగ్డే ఇన్ స్టాగ్రామ్ లో ఎలాంటి ఫోటో పెట్టిన లక్షల్లో లైక్స్ వస్తాయి. ఇక ఈ అమ్మడు గ్లామర్ పిక్స్ పంచుకుంటే వాటికి ఇంకా ఎక్కువ లైక్స్, కామెంట్స్ వస్తూ ఉంటాయి. ప్రస్తుతం ఈ బ్యూటీ లాస్ ఏంజిల్స్ లో ఉన్నట్లు తెలుస్తోంది. అక్కడ బీచ్ లో ప్రకృతి అందాలని ఆశ్వాదిస్తూ చల్లగాలిలో విహరిస్తోంది. ఈ పిక్స్ ని పూజా హెగ్డే ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసింది. ఆమె గ్లామర్ పిక్స్ కి లవ్ సింబల్స్ లో ఫ్యాన్స్ తమ రియాక్షన్స్ తెలియజేస్తున్నారు. ఫోటోలని ఏకంగా 6.82 లక్షల మంది లైక్ చేయడం విశేషం.

## బ్లాక్ ది హాటెస్ట్ లో దిశ పటానీ బ్లాస్టింగ్!



బాలీవుడ్ యంగ్ బ్యూటీ దిశా పటానీ టెంప్టింగ్ సంచలన గురించి చెప్పాల్సిన పనిలేదు. అమ్మడి డిజైనర్ దుస్తులు నెట్టింట ఎప్పటికప్పుడు కాక పుట్టిస్తుంటాయి. యువతలో నిత్యం హాట్ ఫోజులు హాట్ టాపిక్ అవుతుంటాయి. డిజైనర్ సహా ఆల్ట్రా మోడ్రన్ బ్యూటీగాను దిశ దుమారం రేపుతుంటుంది. ఫోజు ఎలాంటిదైనా అక్కడ దిశా మార్క్ ఎలివేషన్ తప్పనిసరి. తాజాగా అమ్మడు మరోసారి సెగలు పుట్టించే ఔట్ ఫిట్ తో నెట్టింట చర్చకొచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా డార్క్ బ్లూ కలర్ లెదర్ ఔట్ ఫిట్ లో ఒదిగిన వైనం వావ్ అనిపిస్తుంది. అమ్మడి శరరీ కొలతలకి పర్ఫెక్ట్ ఔట్ ఫిట్ గా హైలైట్ అవుతుంది. టోన్డ్ బాడీ పై డార్క్ బ్లూ మరింత షైనింగ్ ని జోడిం చింది. క్లీవేజ్ బ్యూటీ సైతం అంతే హైలైట్ అవుతుంది. అమ్మడి మ్యాకప్ , కేశాలంకరణ, యాక్సరసీస్ ప్రతీది దిశ మత్తులో ముంచేయడం ఖాయం. వివిధ భంగిమల్లో సొసగరి కెమెరాకి ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఆ ఫోటోలు అంతర్జాలంలో వైరల్ గామారాయి. అభిమానుల ప్రేమకైతే కొదవే లేదు. ఎవరి స్టైల్లో వారు ప్రపోజల్స్ గుప్పిస్తున్నారు. ఎలగెంట్ బ్యూటీ, మై స్టన్నింగ్ క్రష్, మై ఎవ్రీథింగ్..మైవరల్డ్ అంటూ దిశా అందానికి కుర్రాళ్లంతా ఫిదా అవుతున్నారు. బ్లాక్ ద హాటెస్ట్ కలెర్ అంటూ మరో యూజర్ కామెంట్ పోస్ట్ చేసాడు. ఇక అమ్మడి కెరీర్ కూడా జెట్ స్పీడ్ తో పరుగులు పెడుతోంది. ఇటీవలే - కల్కి 2898 - తో తొలి పాన్ ఇండియా సక్సెస్ ని ఖాతాలో వేసుకుంది. సినిమాలో అమ్మడి పాత్ర ఎంతో కీలకమైంది. పటానీ బ్యూటీకి సైతం ఇదొక మైల్ స్టోన్ మూవీగా నిలిచింది. త్వరలో కంగువతో అలరించడానికి రెడీ అవుతుంది. ఈ సినిమాపై భారీ అంచనాలున్న సంగతి తెలిసిందే. పిరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ అతి త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.





## అందంతో తడాఖా చూపిస్తున్న ముద్దుగుమ్మ

తమిళ బ్యూటీ ఆండ్రియా జెరేమియా మోడల్ గా, హీరోయిన్ గా, సింగర్ గా అలరించి మల్టీ ట్యాలెంటెడ్ అనిపించుకుంది. తమిళంలో పలువరు స్టార్ హీరోలకు జోడీగా నటించిన ఈ అమ్మడు ఇతర భాషల్లో కూడా నటించింది. తెలుగు లో ఆండ్రియా తడాఖా సినిమాలో నటించిన విషయం తెల్సిందే. ఆ సినిమాలో మరో హీరోయిన్ గా తమన్నా నటించడం వల్ల ఆండ్రియాకు దక్కాల్సిన గుర్తింపు దక్కలేదు అనేది కొందరి అభిప్రాయం. అందుకే తెలుగు లో ఆండ్రియా కి ఎక్కువ ఆఫర్లు రాలేదని, దాంతో ఆమె తమిళంకే పరిమితం అయ్యిందని సినీ విశ్లేషకులు అంటూ ఉంటారు. తెలుగు లో ఆండ్రియా నటించకున్నా కూడా ఆమె నటించిన పలు సినిమాలు తెలుగు లో డబ్ అయ్యాయి. తడాఖా సినిమాతో మెప్పించలేక పోయినా కూడా హీరోయిన్ గా తమిళ సినిమాలతో తెలుగు ప్రేక్షకులను అలరించింది. తెలుగు నుంచి ఒకటి రెండు ఆఫర్లు వచ్చినా కూడా సున్నితంగా వాటిని తిరస్కరించిందని సమాచారం. హీరోయిన్ గా ఏడాదికి మూడు నాలుగు సినిమాలకు మించి చేస్తున్న ఆండ్రియా సోషల్ మీడియాలో అంతకు మించి అన్నట్లుగా సందడి చేస్తూ ఉంటుంది. నెట్టింట ఈమె రెగ్యులర్ గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఇన్స్టాగ్రామ్ లో దాదాపుగా 3.5 మిలియన్ల ఫాలోవర్స్ ను కలిగి ఉన్న ఆండ్రియా తాజాగా మరో అందమైన ఫోటోను షేర్ చేసింది. మెరూన్ కలర్ బ్లౌజ్ ధరించింది. చీరను విభిన్నంగా కట్టి ఆకట్టుకున్న ఆండ్రియా మరోసారి ఈ ఫోటోలతో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. నడుము అందం చూపిస్తూ థైస్ ను ఎక్స్ పోజ్ చేస్తున్న ఆండ్రియా ఫోటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ స్థాయిలో అందంగా ఉన్న ఆండ్రియాకు తెలుగు లో దక్కాల్సిన గుర్తింపు దక్కలేదు, రావాల్సిన ఆఫర్లు రాలేదు అంటూ కొందరు సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. అన్నియన్ లో కన్నుమ్ కన్నుమ్ నోకియా పాట పాడి ఇండస్ట్రీకి పరిచయం అయిన ఆండ్రియా తక్కువ సమయంలోనే పలు పాటలు పాడటంతో పాటు, నటిగా కూడా ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. హీరోయిన్ గా వరుస సినిమాలు చేసిన ఈ అమ్మడు తెలుగు, కన్నడ సినిమాల్లో కూడా నటించింది. ప్రస్తుతం కోలీవుడ్ లో ఈమె రెండు సినిమాల్లో నటిస్తోంది. ఆ రెండు సినిమాల షూటింగ్స్ వివిధ దశల్లో ఉన్నాయి. మరో రెండు మూడు చర్చల దశల్లో ఉన్నట్లు తెలుస్తోంది. నటిగా ఇండస్ట్రీలో అడుగు పెట్టి ఇన్నాళ్లు అయినా కూడా ఇంకా బిజీ బిజీగానే ఈ అమ్మడు సినిమాలు చేయడం విశేషం.